అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 154 | 27-08-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



## కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది.



2 లో..

## ఇరాన్‌పై కొత్తగా దాడులు చేయబోం

పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య పరస్పర దాడులు ప్రస్తుతానికి ఆగినా.. యుద్ధ మేఘాలు మాత్రం తొలగిపోలేదు. ఇరాన్‌ను ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుంచి వేరుచేసేలా ఆంక్షలు విధించిన అగ్రరాజ్యం తాజాగా కీలక ప్రకటన చేసింది.



## రష్యాలో ఇంటిలిజెన్స్ చీఫ్ పర్యటన

ఉక్రెయిన్-రష్యా మధ్య ఘర్షణలు తీవ్ర స్థాయిలో కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా నిఘా సంస్థ సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్.. మాస్కోలో రహస్యంగా దౌత్య పర్యటన చేపట్టారు.

# 22ఎను వెంటనే తొలగించాలి

### లేకుంటే సచివాలయం ముట్టడిస్తాం
### భూకబ్జాల హైదరాబాద్ బ్రాండ్‌కు దెబ్బ
### రేవంత్ ప్రభుత్వం భూ అమ్మకాలతో బిజీ
### బిఆర్ఎస్ నేత హరీస్ రావు విమర్శలు

2

కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వం మెడలు వంచి బాధితులకు న్యాయం చేసే బాధ్యత తమపై ఉందని తెలిపారు.



# కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి



2

### ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు
### గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి
### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్
### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు జరిగాయి. కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని, గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఉత్సవాల్లో భాగంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. అనంతరం ఖిలా రోడ్డు, నెహ్రూ పార్క్‌లో ఏర్పాటు చేసిన సభలో మహమ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.



2

## పటేల్ పట్వారీ విధానంతో భూసమస్యలు తక్కువే

### బిఆర్ఎస్ ధరణితో దోపిడీ మొదలు పెట్టింది
### ప్రభుత్వ సలహాదారు విహెచ్ విమర్శలు

గతంలో పటేల్ పట్వారి విధానం వల్ల భూ సమస్యలు తక్కువగా ఉండేవని ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు అన్నారు. గతంలో భూ సమస్యలు అంతగా వచ్చేవి కావన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం.. ధరణితో పాటు అనేక సమస్యలు తీసుకొచ్చిందని వ్యాఖ్యానించారు. నాడు ఇందిరా గాంధీ పంచిన భూములను మళ్లీ భూస్వాములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఆఫీసులో తప్పిదాలు జరుగుతున్నాయని.. రెవెన్యూ శాఖ మంత్రి పటిష్ట చర్యలు తీసుకోవాలని హనుమంతరావు సూచించారు. ఈ మేరకు గత బీఆర్ ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వీహెచ్ పాల్గొన్నారు.

## అమెరికా మరో దుందుడుకు చర్య

### వీసా ఇంటర్వ్యూల నిలిపివేత

**వాషింగ్టన్,**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇమిగ్రేషన్ విధానాలతో వలసదారుల్ని వణికిస్తున్నారు. తాజాగా అమెరికా ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా వీసా అపాయింట్‌మెంట్లను అర్ధంతరంగా నిలిపివేసింది. కొన్ని షెడ్యూల్డ్ ఇంటర్వ్యూలను రద్దు చేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమ రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లలో శిక్షణా కార్యక్రమం ప్రారంభమైందని, దానిలో భాగంగానే వీసా అపాయింట్‌మెంట్ల సర్దుబాటు జరుగుతుందని అమెరికా విదేశాంగశాఖ వెల్లడించింది. ఇప్పటికే ఇంటర్వ్యూలు షెడ్యూల్ అయిన దరఖాస్తుదారులకు రద్దుపై మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. రీషెడ్యూలింగ్ సమయం గురించి త్వరలో తెలియజేయనున్నారు. రాయబార కార్యాలయాల్లో నిర్వహిస్తోన్న శిక్షణ కార్యక్రమం దేని గురించి, అది ఎంతకాలం కొనసాగుతుందనే దానిపై విదేశాంగ శాఖ పూర్తి వివరాలు వెల్లడించలేదు.



2

## మోహన్ భగవత్ కార్యక్రమంపై హమ్దానీ వ్యతిరేకత

న్యూయార్క్‌లో జరగనున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కార్యక్రమంపై ఆ నగర మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. మమ్దానీ వైఖరిపై అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్ తీవ్రంగా స్పందించారు.

## అమెరికా బెదరింపులను ఎవ్వరూ లెక్క చేయరు

### ఇరాన్ స్పీకర్ మహ్మద్ బాగేర్ గాలిబఫ్ హెచ్చరిక

**టెహ్రాన్,**

ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలు కొనసాగించే దేశాలపై మరిన్ని ఆంక్షలు విధిస్తామనే అమెరికా హెచ్చరికలపై ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాగేర్ గాలిబఫ్ తీవ్రంగా స్పందించారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా ఇతర దేశాలను శాసించే స్థితిలో లేదని ఆయన ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ప్రపంచ దేశాలపై ఒత్తిడి తేచ్చేందుకు అమెరికా పెద్ద పెద్ద హెచ్చరికలు చేస్తుంటుందని, వాటిని ప్రపంచంలోని ఏ దేశాలూ పెద్దగా పట్టించుకోవడం లేదన్నారు. ఆ విషయం అమెరికాకు కూడా తెలుసని ఎద్దేవా చేశారు. ఇరాన్‌తో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలు.. తమ వైఖరిని స్పష్టంగా తెలిపాయని గాలిబఫ్ చెప్పారు. ఇటీవల అమెరికా మంత్రి స్కాట్ బెసెంట్ ఇరాన్‌తో ఆర్థిక లావాదేవీలు కొనసాగించే దేశాలు, సంస్థలపై కొత్త ఆంక్షలు విధిస్తామని హెచ్చరించిన సంగతి తెలిసిందే. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచే చర్యలకు అమెరికా శ్రీకారం చుట్టింది. అయితే అమెరికా ఒత్తిళ్లకు తాము తలొగ్గబోమని గాలిబఫ్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో ఇరాన్-అమెరికా మధ్య ఆర్థిక, దౌత్యపరమైన ఉద్రిక్తతలు మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## సుస్మితను ప్రశ్నించే హక్కు మాకు లేదు: కొండా మురళి

**హైదరాబాద్:**

సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు. సుస్మితకు స్వతంత్రంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదన్నారు.సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కొండా మురళి పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని అన్నారు.



'మా బిడ్డ చేసిన వ్యాఖ్యలతో మాకేం సంబంధం?' అని వ్యాఖ్యానించారు. కమిటీకి చెప్పాల్సిన విషయాలన్నీ ఇప్పటికే వివరించామని తెలిపారు. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కొండా మురళి స్పష్టం చేశారు.కాగా, వరంగల్ జిల్లా పరకాలలో కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్‌రెడ్డి హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నిస్తూ.. తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు.

## వందేమాతరం రెండు చరణాలనే పాడతాము: కర్ణాటక సీఎం

**ఇంటర్నెట్ డెస్క్:**

తమ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇకపై వందేమాతర గేయానికి సంబంధించి రెండు చరణాలనే ఆలపిస్తామని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో స్వాతంత్ర్య వేడుకల్లో ఆరు చరణాల జాతీయ గేయం పాడటంపై కూడా సీఎం డీకే శివకుమార్ స్పందించారు. తనకు తెలియకుండానే ఇది జరిగిపోయిందని అన్నారు. ఇకపై మాత్రం రెండు చరణాల జాతీయ గేయం ఉంటుందని స్పష్టం చేశారు.వందేమాతరం గేయానికి సంబంధించి రెండు చరణాలే పడాలన్న 1937 నాటి తీర్మానికి కట్టుబడి



ఉండాలని గత వారం జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ నిర్ణయించింది. జాతీయ గేయానికి సంబంధించి ఆరు చరణాలు పాడాలనే నిబంధనకు కేంద్రం చట్టరూపం ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకుంది.'ఈ దేశంలో భిన్న రకాలు వర్గాలు ఉన్నాయి. కాబట్టి అందరితో కలిసి ముందుకు నడవాలని మేము విశ్వసిస్తాము. మా సిద్ధాంతం అదే' అని ముఖ్యమంత్రి అన్నారు. అందరినీ గౌరవించాలని చెప్పారు. సూర్యచంద్రులు, గాలి, నీటికి ఏ మతమూ లేదని వ్యాఖ్యనంచారు. హిందూ వర్సెస్ హిందుత్వ వాదంపై జరుగుతున్న చర్చ విషయంలో సీఎం శివకుమార్ వ్యాఖ్యలు చేశారు.

# ఇరాన్‌పై కొత్తగా దాడులు చేయబోం

## విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడి

వాషింగ్టన్,

పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య పరస్పర దాడులు ప్రస్తుతానికి ఆగినా.. యుద్ధ మేఘాలు మాత్రం తొలగిపోలేదు. ఇరాన్‌ను ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుంచి వేరుచేసేలా ఆంక్షలు విధించిన అగ్రరాజ్యం తాజాగా కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతానికి ఇరాన్‌పై కొత్తగా దాడులు ఉండవని విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. మిత్రదేశాలకు ఈ విషయాన్ని తెలియజేసినట్లు అంతర్జాతీ య మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఇరాన్ వైపు నుంచి మళ్లీ దాడులు ప్రారంభమయితే అమెరికా సైనిక చర్య చేపట్టే అవకాశాన్ని తోసిపుచ్చలేమని అధికారులు వెల్లడించారు. దాడులు ఉండవని చెప్పినప్పటికీ.. ఇరాన్ ఓడరేవుల నుంచి నౌకల రాకపోకలను కట్టడిచేసేలా హర్మూజ్‌లో దిగ్బంధాన్ని అమెరికా కొనసాగిస్తోంది. మరోవైపు ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నడ్డివిరిచేలా కొత్త ఆంక్షలతో విరుచుకుపడింది. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట 60 సంస్థలు, వ్యక్తులు, నౌకలపై అమెరికా ఆంక్షలు విధించింది. ఇరాన్ సైనిక కార్యకలాపాలు, పెట్రోలియం, పెట్రో కెమికల్ వాణిజ్యంతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ వాటిని ప్రకటించింది. ఇరాన్‌కు ప్రపంచంతో ఉన్న ఆర్థిక జీవనాధారాన్ని తెగ్గొట్టడమే తాజా ఆంక్షల (జాం బజీనిఇబితినీనిబ నీని ఎసజీని) లక్ష్యమని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ పేర్కొన్న సంగతి తెలిసిందే.

# రష్యాలో ఇంటిలిజెన్స్ చీఫ్ పర్యటన

## సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్.. మాస్కోలో రహస్య పర్యటన

వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి

ఉక్రెయిన్-రష్యా మధ్య ఘర్షణలు తీవ్ర స్థాయిలో కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా నిఘా సంస్థ సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్.. మాస్కోలో రహస్యంగా దౌత్య పర్యటన చేపట్టారు. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. నిన్న రష్యా లో అగ్రరాజ్య సైనిక విమానం ఒకటి ల్యాండ్ అవడం మిస్టరీగా మారిన సంగతి తెలిసిందే. ఆ విమానంలో వచ్చింది రాట్‌క్లిఫ్ అని తాజాగా బయటికొచ్చింది. రాట్‌క్లిఫ్ పర్యటనకు ముందు మాస్కోపై డ్రోన్లు, క్షిపణి దాడులు ఆపాలని ఉక్రెయిన్‌ను అమెరికా కోరింది. తమ సీనియర్ అధికారి ఒకరు రష్యాలో పర్యటించ నున్నారని గత సోమవారం అగ్రరాజ్యం నుంచి తమకు సమాచారం వచ్చిందని కీవ్ వెల్లడించింది. దాదాపు 8 గంటల పాటు సీఐఏ చీఫ్ మాస్కోలో ఉన్నట్లు విమానాల ట్రాకింగ్ డేటా తెలిపింది. అయితే, ఈ పర్యటనకు ఆయన సైనిక రవాణా విమానాన్ని ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. భద్రతా కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా మిలిటరీ విమానం బోయింగ్ సి-17 గ్లోబ్‌మాస్టర్-3.. వ్నుకోవ్ విమానాశ్రయంలో దిగగానే దౌత్య నంబరు ప్లేట్లతో ఉన్న కాన్వాయ్ అక్కడకు చేరుకున్నట్లు పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ పర్యటనలో రాట్‌క్లిఫ్ ఎవరిని కలిశారన్నది మాత్రం తెలియరాలేదు. దీనిపై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందించారు. ఆ విమానం గురించి తమకు ఎలాంటి సమాచారం లేదని, క్రెమ్లిన్‌లో ఈ వారం అమెరికా ప్రతినిధులతో సమావేశాలకు సంబంధించి ప్రణాళికలు కూడా లేవని పేర్కొన్నారు. అటు అమెరికా సీఏఐ కార్యాలయం ఈ కథనాలపై స్పందించలేదు. ఉక్రెయిన్-రష్యా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతోన్న వేళ సీఐఏ చీఫ్ మాస్కోకు రావడం చర్చనీయాంశమైంది. ఆయన ఎందుకొచ్చా రన్న దానిపై అనేక ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఇరాన్‌ను ఒంటరి చేయడమే లక్ష్యంగా అమెరికా 'ఆపరేషన్ ఎకనమిక్ అవుట్‌కాస్ట్'ను ప్రకటించిన సంగతి తెలిసిందే. అంటే టెహ్రాన్‌తో వ్యాపారం సాగించే సంస్థలు, దేశాలను లక్ష్యంగా చేసుకుని పలు ఆంక్షలు విధించనుంది. ఇరాన్‌కు రష్యా వ్యూహాత్మక వాణిజ్య భాగస్వామిగా ఉంది. మరోవైపు, నాటో సభ్య దేశంలో రష్యా దాడి చేసే అవకాశం ఉందని అమెరికా నిఘా సంస్థ ఇటీవల హెచ్చరించింది. నాటో దేశంపై మాస్కో సైబర్ దాడులు, కోవర్ట్ ఆపరేషన్‌లు లేదా చిన్న స్థాయి సైనిక దురాక్రమణ చేపట్టే ప్రమాదం ఉన్నట్లు తెలిపింది. దాని గురించి చర్చించేందుకు సీఐఏ చీఫ్ వచ్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా.. సీఐఏ అధిపతులు ఇలా రష్యాలో దౌత్య పర్యటనలు చేపట్టడం తొలిసారి కాదు. బైడెన్ హయాంలో 2021 నవంబరులో నాటి సీఐఏ చీఫ్ విలియం బర్న్స్ మాస్కోలో పర్యటించారు. ఉక్రెయిన్‌పై భీకర యుద్ధానికి రష్యా సన్నాహాలు చేస్తోన్న సయమంలో ఆ పర్యటన చోటుచేసుకుంది. నాడు సీఐఏ డైరెక్టర్ నేరుగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశం జరిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం జరిపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అయితే, అగ్రరాజ్యం మాటను పెడచెవిన పెట్టిన మాస్కో.. 2022 ఫిబ్రవరిలో కీవ్‌పై సైనిక చర్య ప్రారంభించిన సంగతి తెలిసిందే.

కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

## గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్, అక్షరకలం ప్రతినిధి

నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు జరిగాయి. కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని, గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఉత్సవాల్లో భాగంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. అనంతరం ఖిలా రోడ్డు, నెహ్రూ పార్క్‌లో ఏర్పాటు చేసిన సభలో మహమ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్‌లు మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.

**మతాల మధ్య ఐక్యతే తెలంగాణ బలం:**

సభలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. మనిషిని మనిషిగా గౌరవించడం, ప్రేమించడం, కష్టాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన మానవత్వం అని అన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో మనుషుల మధ్య విభేదాలు సృష్టించుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజం ఎప్పటి నుంచో కులమతాలకు అతీతంగా కలిసి జీవించే గొప్ప సంస్కృతిని కలిగి ఉందని, ఈ సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తెలంగాణలో ప్రతి పౌరుడు ప్రశాంతంగా, గౌరవంగా జీవించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన ర్యాలీలో వేలాది గా ,ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,



యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్. నుడచైర్మన్ కేశ వెను, శేఖర్ గౌడ్, నరాల రత్నాకర్ , జావిద్ అక్రమ్, కూద్దూస్, హారున్, కార్పొరేటర్లు సజ్జాద్ రహీల్, నయీమ్ షారాన్, అబ్దుల్ కరీం, అబుద్ బిన్ హందన్, అన్వార్, మొహమ్మద్ అహ్మద్, కో ఆప్షన్ మెంబెర్ మహేందర్ సింగ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొయిన్, మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ఆగివున్న లారీని ఢీకొన్న ట్రావెల్ బస్సు

## ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికుల దుర్మరణం

## మృతులంతా ఏపికి చెందిన వారిగా గుర్తింపు

## ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్

## తక్షణ సహాయక చర్యలకు ఆదేశం...

సూర్యాపేట, అక్షరకలం ప్రతినిధి





సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారు ఎన్టీఆర్ జిల్లా తేలప్రోలుకు చెందిన యాసారపు చిన్ని (32), విజయవాడకు చెందిన మేరీ జ్యోత్స్న (29), నాగేంద్రబాబు (21), సురవరపు షకీనా, భావన, లక్ష్మిగా గుర్తించారు. ఐరన్ సామగ్రితో రహదారిపై ఆగి ఉన్న లారీని బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో.. ఐరన్ షీట్స్ బస్సులోకి చొచ్చుకెళ్లాయి. దీంతో నిద్రమత్తులో ఉన్న ప్రయాణికుల తలలో గుచ్చుకోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాద ఘటన తర్వాత బస్సు డ్రైవర్ మల్లికార్జున అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయం 9గంటలకు ఏలూరు చేరుకోవాల్సిన బస్సు తెల్లవారుజామున 4 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. ఆరుగురి మృతదేహాలు ప్రస్తుతం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట కలెక్టర్, జిల్లా ఎస్పీ కోదాడ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టారు. కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎస్‌ను ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించడం పట్ల క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యతగా బస్సుల యాజమాన్యం వ్యవహరించాలని సూచించారు.

# 22ఎను వెంటనే తొలగించాలి

## లేకుంటే సచివాలయం ముట్టడిస్తాం

## భూకబ్జాల హైదరాబాద్ బ్రాండ్‌కు దెబ్బ

## రేవంత్ ప్రభుత్వం భూ అమ్మకాలతో బిజీ

## బిఆర్ఎస్ నేత హరీస్ రావు విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వం మెడలు వంచి బాధితులకు న్యాయం చేసే బాధ్యత తమపై ఉందని తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సెక్షన్ 22ఏను తొలగింపజేస్తామని స్పష్టం చేశారు. మా పోరాటం ప్రజల కోసం.. రాజకీయాల కోసం కాదు అని అన్నారు. భేషరతుగా సెక్షన్ 22ఏ జాబితాలోని భూములన్నీ తొలగించకుంటే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు.. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములన్నీ అమ్ముకుంటూ.. భావి తరాలకు జాగా లేకుండా చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులనేమో 22-ఏ నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములనేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి నెడుతున్నారని ఆక్షేపించారు. లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొని పారిశ్రామికవేత్తలకు కమిషన్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఎప్పుడు హైడ్రా వస్తుందో.. ఎప్పుడు 22-ఏ కింద భూమి లాక్కుంటారోనని ప్రజలు భయపడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను, హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22-ఏలో చేర్చిందని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుతూ 30 శాతం కమిషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో 22-ఏ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. బ్రోకర్లకు ఎవరూ ఒక్క రూపాయి ఇవ్వొద్దని.. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత బీఆర్ఎస్‌దేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సెక్షన్ 22ఏ బాధితుల సమావేశం జరిగింది. కేపీహెచ్‌బీ ఎస్ఆర్ఎస్ఏ కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ సమావేశంలో బాధితులతో హరీశ్‌రావు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సెక్షన్ 22ఏ తీసుకొచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ప్రజలు కేంద్రంగా పరిపాలన కొనసాగిందని తెలిపారు. అదే రేవంత్ పాలనలో భూములు కేంద్రంగా పరిపాలన కొనసాగుతోందని విమర్శించారు. ప్రజలకు ఏం కావాలో ఆలోచించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు, 24 గంటల కరెంటు అందించారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని కేసీఆర్ తపన పడ్డారని చెప్పారు. కేసీఆర్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారని అన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చారని తెలిపారు. దేశానికే తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని పేర్కొన్నారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్, హరియాణాలను తలదన్ని, దేశంలోనే అగ్రగామిగా నిలిపారని గుర్తుచేశారు. పైసా పైసా కూడబెట్టి ఇల్లు కట్టుకుంటే కాజేస్తారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాత్రికి రాత్రి భూములన్నీ నిషేధిత జాబితాలో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు గుండెమీద చెయ్యేసుకుని ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు హైడ్రా వస్తదో.. ఎప్పుడు సెక్షన్ 22ఏ వస్తదో అని భయంలో బతుకుతున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ లో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని హరీశ్‌రావు కొనియాడారు. యావత్ దేశం హైదరాబాద్ వైపు చూసేలా కేసీఆర్ చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాక హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మంటగలిసి పోయిందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డివి తుగ్లక్ నిర్ణయాలు అని విమర్శించారు. అవసరం పడి అమ్ముకుందామంటే ఎవరైనా కొనే పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. అమెరికాలో ఉన్న మనవాళ్లు ఇక్కడ ఇండ్లు కొనడం ఆపేశారని తెలిపారు. పైసలుంటే అమెరికాలోనే పెట్టుబడులు పెట్టుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను సెక్షన్ 22ఏ జాబితాలో చేర్చారని హరీశ్‌రావు తెలిపారు. ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను ఈ జాబితాలో పెట్టారని పేర్కొన్నారు. కాలనీలకు కాలనీలు 22ఏ జాబితాలోకి వెళ్లాయని అన్నారు. 98 శాతం భూములను తీసేశామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడని అన్నారు. సెక్షన్ 22 ఏ కారణంగా చాలామందికి లోన్లు రాలేదని తెలిపారు. ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు బాధపడాలని ప్రశ్నించారు. సెక్షన్ 22ఏ పెట్టింది మీరే.. తీసేయాల్సింది కూడా మీరే అని స్పష్టం చేశారు. ప్రజలు ఎందుకు దరఖాస్తులు పెట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరగాలని నిలదీశారు. మీ తప్పునకు ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు దరఖాస్తులు పట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరగాలని ప్రశ్నించారు. మీరే చేసిన తప్పునకు ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని అడిగారు. తప్పు చేసింది మీరు.. సరిదిద్దుకోవాల్సింది కూడా మీరేనని పునరుద్ఘాటించారు. ప్రజల నుంచి 30 శాతం కమిషన్లు గుంజుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి బ్రోకర్లు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఏజెంట్లు కాలనీల్లో తిరుగుతున్నారని తెలిపారు. ప్రజలు ఒక్క రూపాయి కూడా బ్రోకర్లకు ఇవ్వద్దని సూచించారు. మీ ఆస్తులను కాపాడి మీకు అప్పగించే బాధ్యత మాది అని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి అసెంబ్లీ మొదలవుతుందని తెలిపారు. అసెంబ్లీలో సెక్షన్ 22ఏపై పోరాడతామని పేర్కొన్నారు. కబ్జాదారులే ధర్నాలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం మెడలు వంచి మీకు న్యాయం చేసే బాధ్యత మాపై ఉందని చెప్పారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సెక్షన్ 22ఏను తొలగింపజేస్తామని స్పష్టం చేశారు. మా పోరాటం ప్రజల కోసం.. రాజకీయాల కోసం కాదు అని అన్నారు. భేషరతుగా సెక్షన్ 22ఏ జాబితాలోని భూములన్నీ తొలగించకుంటే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

# పటేల్ పట్వారీ విధానంతో భూసమస్యలు తక్కువే

## బిఆర్ఎస్ ధరణితో దోపిడీ మొదలు పెట్టింది

## ప్రభుత్వ సలహాదారు విహెచ్ విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

గతంలో పటేల్ పట్వారి విధానం వల్ల భూ సమస్యలు తక్కువగా ఉండేవని ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు అన్నారు. గతంలో భూ సమస్యలు అంతగా వచ్చేవి కావన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం.. ధరణితో పాటు అనేక సమస్యలు తీసుకొచ్చిందని వ్యాఖ్యానించారు. నాడు ఇందిరా గాంధీ పంచిన భూములను మళ్లీ భూస్వాములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఆఫీసులో తప్పిదాలు జరుగుతున్నాయని.. రెవెన్యూ శాఖ మంత్రి పటిష్ట చర్యలు తీసుకోవాలని హనుమంతరావు సూచించారు. ఈ మేరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వీహెచ్ పాల్గొన్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రగతి భవన్‌ను కట్టి ప్రజల సమస్యలను చెప్పుకోవడానికి అవకాశాలు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా మార్చారని తెలిపారు. గాంధీభవన్ కూడా ప్రజల సమస్యల పరిష్కార వేదిక అయ్యేలా ముఖాముఖీ కార్యక్రమం చేపట్టారని చెప్పారు. ఈరోజు ముఖాముఖి కార్యక్రమంలో.. భూములకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా తన దృష్టికి వచ్చినట్లు వీహెచ్ తెలిపారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో నరేంద్ర మోదీ నాలుగోసారి ప్రధాని అవ్వాలని చూస్తున్నారని వీహెచ్ అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అమెరికాలో సాధ్యమని.. భారత దేశంలో కాదన్నారు. ప్రధాని మోదీకి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు సంబంధాలు ఉన్నాయని.. అందుకే భారత్‌ను అమెరికాలా చేయాలని మోదీ చూస్తున్నారని అన్నారు. భారత్ సెక్యులర్ దేశమని.. ఇక్కడ వన్ నేషన్ వన్ ఎలక్షన్ సాధ్యం కాదని చెప్పారు. భారత దేశంలో భిన్న మతాలు, భిన్న కులాల ఉన్నాయన్నారు. కేంద్రం చేస్తున్న క్యాస్ట్ సెన్స్, కులగణనలో బీసీల కాలమే లేదని తెలిపారు. అలాంటిది వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎక్కడిదని ప్రశ్నించారు. 70 శాతం ఉన్న బీసీలకు అన్యాయం చేస్తారా అంటూ నిలదీశారు. ముందు బీసీల సంగతి తేల్చాలన్నారు. 'మేము వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు వ్యతిరేకం' అని స్పష్టం చేశారు. కులగణన పేరుతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఉన్న ఓట్లకు, ఈసీ లెక్కలకు తేడా ఉందని వీహెచ్ పేర్కొన్నారు.

# మోహన్ భగవత్ కార్యక్రమంపై హమ్దానీ వ్యతిరేకత

## మేయర్ తీరుపై మండిపడ్డ అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్

న్యూయార్క్,

న్యూయార్క్‌లో జరగనున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కార్యక్రమంపై ఆ నగర మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. మమ్దానీ వైఖరిపై అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్ తీవ్రంగా స్పందించారు. మమ్దానీ, ఆయనతో ఉన్నవారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీని వ్యతిరేకించడం వల్లే ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆమె ఆరోపించారు. మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఆగస్టు 29న జరగనున్న కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రసంగించనున్నారు. అమెరికన్ హిందూస్ ఫర్ ఎంగేజ్‌మెంట్ అండ్ డైలాగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అమెరికన్ హిందూ సమాజాన్ని ఒకతాటి పైకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంపై న్యూయార్క్ నగర మేయర్ మమ్దానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా ఇప్పటివరకు బహుళత్వం, లౌకిక విలువలు, ప్రతి ఒక్కరికీ స్థానం ఉన్న దేశంగా ఉందని, ఇలాంటి విలువలకు భిన్నంగా ఒక వర్గాన్ని వెలివేసే ధోరణి పెరగడం తనకు ఆందోళన కలిగిస్తోందని మమ్దానీ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నిర్వహించనున్న కార్యక్రమాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. యితే ఇది ప్రైవేట్ కార్యక్రమం కావడంతో దాన్ని రద్దు చేసే చట్టపరమైన అధికారం తనకు ఉందో లేదో తెలియదని స్పష్టం చేశారు. ర్ఎస్ఎస్ కార్యక్రమాన్ని వ్యతిరేకించిన మమ్దానీపై అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్ విమర్శలు గుప్పించారు. మోదీ, బీజేపీని వ్యతిరేకించడం వల్లే ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకించేవారు కావాలంటే డబ్బు సమీకరించి తమ సొంత ర్యాలీ నిర్వహించుకోవాలని సూచించారు. మోదీ వ్యతిరేకతతో మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న కార్యక్రమం తనకు నచ్చిందని, భారత్‌లో మత స్వేచ్ఛపై అర్థవంతమైన చర్చ జరగాలని ఆశిస్తున్నట్లు మిల్బెన్ తెలిపారు.



# రంగంపేట మాజీ సర్పంచ్ భర్త  బండి రమేష్ రచ్చబండకు సిద్ధమా...? - రంగంపేట బిఆర్ఎస్ పార్టీ నాయకుల సవాల్..

కొల్చారం,ఆగస్టు 26(అక్షరకలం)

మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట మాజీ సర్పంచ్ భర్త బండి రమేష్ గత ఐదు సంవత్సరాల కాలంలో ఎన్ని వెంచర్లలో ఎంత కమిషన్ తీసుకున్నావో మాకు తెలుసు, దేవుని గుడి పేరిట కమాన్ కు ఇచ్చిన రెండు లక్షలు మింగేశావు, నీవు రంగంపేట సొసైటీ చైర్మన్ అరిగే రమేష్ కుమార్ పై విమర్శలు చేసేది నువ్వా బండి రమేష్ అంటూ టిఆర్ఎస్ పార్టీ నాయకులు సవాల్ విసిరారు. బుధవారం రంగంపేటలో అరిగే రమేష్ కుమార్ ఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ రమేష్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని వారు విమర్శించారు. రవీందర్ గౌడ్ బీసీ కార్పొరేషన్ లోన్లలో పర్సంటేజీలు వసూలు చేసిన నువ్వు ఒక సీనియర్ నాయకుని విమర్శించడం నీకు సిగ్గు లేదా అంటూ నీ చిట్టా బయటపెడతాం రచ్చబండకు రా అని రవీందర్ గౌడ్ ను విమర్శించారు. ఈనెల 29వ తేదీ శనివారం రంగంపేటలో నిర్వహించే రచ్చబండ వద్దకు రండి మీకు దమ్ముంటే అని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా రంగంపేట ఉపసర్పంచ్ చిట్కుల సురేష్ మాట్లాడుతూ రంగంపేట మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్ చేసిన అక్రమాలు మాకు తెలియదా అంటూ మీరు చేసిన ఘన కార్యాలను కూడా రచ్చబండ వద్ద నిరూపిస్తామని సురేష్ అన్నారు. ఈ



సందర్భంగా బి ఆర్ఎస్ కార్యకర్త గామని గంగయ్య మాట్లాడుతూ ఏదో ఒక నాయకుని బ్రోకర్ అన్నంత మాత్రాన మీరు అరిగే రమేష్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అని, మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్ చేసిన ఘనకార్యం ఏమిటో ఆధారాలతో చూపించాలని గంగయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఇసుక సుధాకర్, రంగంపేట మాజీ సర్పంచ్ విజయ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గామని గంగాధర్, ఎలుక గంగులు సవాల్ విసిరారు. బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ పై కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన విమర్శలు సరికాదు ఓయూలో చదివి వచ్చి రంగంపేటలో కాంగ్రెస్ పార్టీని కాపాడారు ఆయన కష్టపడ్డ డబ్బులతో సర్వే నంబర్ 204లో భూములు కొన్నాడు. ఆయన పంచన బతికిన కార్యకర్తలు నేడు కాంగ్రెస్ పార్టీలో పెద్ద నాయకులుగా చలామణి అవుతూ పలు అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో గోపి గారి సత్యా గౌడ్, ఆరేటి మల్లేశం, నీల కంటి ప్రవీణ్, గామని గంగారం, శివరాములు, బక్కప్ప, గోకర్ నరసింహులు, రాయిని మల్లేశం, రమేష్, బోయి వెంకటేశం, ఎలివేషన్, బట్ట జీవులు పాల్గొన్నారు.




# గ్రామాల్లో దోమల మందు పిచికారి చేసేది ఎప్పుడు.....?

### - వర్షాకాలం వచ్చి మూడు నెలలు గడుస్తున్నా దోమల మందు పిచికారి చేయని వైనం......

కొల్చారం, ఆగస్టు 26(అక్షర కలం)

మెదక్ జిల్లా కొల్చారం మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా ఇప్పటివరకు గ్రామాలలో దోమల మందు పిచికారి చేసిన పాపాన పోలేదని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం వచ్చి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ కూడా దోమల బెడద తీవ్రంగా ఉన్నప్పటికీ గ్రామ పంచాయతీ సర్పంచులు ఉప సర్పంచులు ఇప్పటివరకు గ్రామాలలో దోమల మందు పిచికా చేసిన పాపనా పోలేదని ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. జిల్లా ఉన్నత అధికారులు పదేపదే చెప్తున్నా పంచాయతీ పాలకవర్గం సభ్యులు పట్టించుకున్న పాపాన పోలేదని వివిధ గ్రామాలలో విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ పదే పదే చెప్తున్నా దోమల నుండి డెంగ్యూ , మలేరియా, వివిధ రోగాలు వచ్చే అవకాశాలు ఉంటాయని జిల్లా అధికారి చెప్తున్నప్పటికీ కూడా ఇప్పటివరకు దోమల మందు పిచికారి చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు , మండల అధికారులు స్పందించి గ్రామాలలో దోమల మందు పిచికారి చేయించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి.....

### - చేయూత పెన్షన్లపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం.....
### - బహుభాషల్లో ఆడియో, వీడియోలు, పాటల రూపంలో ప్రచారం.....
### - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

మెదక్, ఆగస్టు 26(అక్షర కలం)

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత సామాజిక భద్రతా పెన్షన్లకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం ఉందని ప్రభుత్వం వెల్లడించింది. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేలా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపడుతోంది. అని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ వెల్లడించారు. సామాజిక భద్రత, ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్లు అర్హులైన వర్గాలకు ఎంతో తోడ్పాటును



అందిస్తున్నాయన్నారు. అర్హత ఉన్నప్పటికీ సమాచారం లేకపోవడం లేదా దరఖాస్తు చేసుకోకపోవడం వల్ల ఏ ఒక్కరూ ఈ పథకం ప్రయోజనానికి దూరం కాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను రూపొందించింది. అని వివరించారు. ఈ ప్రచారంలో భాగంగా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు సెర్ప్ ( ఎస్ ఇ ఆర్ పి ) ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో చేయూత పెన్షన్లపై అవగాహన కల్పించేలా తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో ఆడియోలు, వీడియోలు, పాటలను రూపొందించి విడుదల చేసిందన్నారు. స్థానిక ప్రజల భాష, యాస, జీవన విధానానికి దగ్గరగా ఉండేలా రూపొందించిన ఈ ప్రచార సామగ్రి ద్వారా చేయూత పెన్షన్ల అర్హత, దరఖాస్తు ప్రక్రియ, చివరి తేదీ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. అని కలెక్టర్ వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోనూ అర్హులైన వారందరికీ సమాచారం చేరేలా మీడియా, సామాజిక మాధ్యమాలు, స్థానిక ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సెర్ప్ కోరింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామీణ స్థాయి సిబ్బంది కూడా ఈ ప్రచారంలో భాగస్వాములై అర్హులైన వారిని గుర్తించి దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించింది. దరఖాస్తు గడువు ఈ నెల 31వ తేదీతో ముగియనున్నందున అర్హత ఉన్న వారు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అర్హత ఉన్న ఒక్క వ్యక్తి కూడా దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోకుండా ప్రజలు, మీడియా, సామాజిక మాధ్యమాల సహకారంతో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ప్రభుత్వం పిలుపునిచ్చిందని చెప్పారు.

# అమెరికా చదువులపై విద్యార్థుల్లో అనాసక్తి

### ఉద్యోగార్థుల్లోనూ పెరుగుతున్న నిరాశ
### ట్రంప్ ఆంక్షలతో విసుగెత్తుతున్న భారతీయులు
### చదువుల కోసం వెళ్లేవారి సంఖ్య గణనీయంగా తగ్గుదల

వాషింగ్టన్,

ట్రంప్ తీరుతో అమెరికాలో ఉంటున్న భారతీయులకు, అమెరికా వెళ్లాలనుకుంటున్న విద్యార్థులకు సైతం విసుగు వస్తోంది. పదేపదే ఏదో ఒక ఆంక్ష కారణంగా అక్కడి విశ్వవిద్యాలయాలు కూడా ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. భారతీయ విద్యార్థుల రాక తగ్గిందని అక్కడి సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, ఆంక్షలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. దీంతో ఆ దేశానికి వెళ్లాలనుకునే భారత విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. 'కామన్ యాప్' నివేదికల ప్రకారం.. 2024-25 విద్యా సంవత్సరంలో వివిధ అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో 3.63 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు చేరారు. ఇక 2025-26లో అమెరికా కళాశాలల్లో కోర్సులలో ప్రవేశం కోరే భారత విద్యార్థుల సంఖ్య 15శాతం పడిపోయింది. మరోవైపు 2026 సెమిస్టర్‌లో అమెరికా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అంతర్జాతీయ విద్యార్థుల నమోదులో కూడా 1.1 లక్షల తగ్గుదల కనిపించింది. 2025-26లో ఈ సంఖ్య 11.69 లక్షలుగా అంచనా వేయగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 10.57 లక్షలకు చేరింది. కఠినమైన వీసా నిబంధనలు, చదువు పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాలపై అనిశ్చితి, సోషల్ మీడియా వెట్టింగ్ వంటి అంశాలే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. అయితే తాజా ఆంక్షల వార్తల కారణంగా అమెరికాలో ఉద్యోగం చేయాలన్న వారి సంఖ్య క్రమంగా తగ్గుతోంది. అలాగే అక్కడ చదువుకోవాలన్న ఆశను కూడా వదులుకుంటున్నారు. ఓపిటి నిబంధలను కఠినతరం చేయడం, వీసా ఫీజులు పెంచి నిబంధనలు మరింత క్లిష్టంగా మార్చడంతో భారతీయ విద్యార్థులు అమెరికావైపు చూసేందుకు ఇష్టపడడం లేదని సర్వేలు చెబుతున్నాయి. అమెరికా ఫస్ట్ నినాదంతో ట్రంప్ ఊగిపోతున్నాడు. అమెరికన్లకే శిక్షణ ఇవ్వాలని అక్కడి టెక్కీ సంస్థలపై ఒత్తిడి పెంచుతున్నారు. హెచ్-1బి వీసాల పై ట్రంప్ ప్రభుత్వం విధించిన కొత్త రుసుమును అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సమర్థించారు. కంపెనీలు విదేశీ ఉద్యోగులను తీసుకోకుండా.. అమెరికన్లను నియమించుకోవాలని సూచించారు. వారికి మెరుగైన శిక్షణ ఇవ్వాలన్నారు.

# వీధి కుక్కల నియంత్రణకు చర్యలేవి?

### - వీధి కుక్కలకు వింతరోగా లు... పట్టించుకోని అధికారులు...

కొల్చారం, ఆగస్టు 26 (అక్షర కలం)

కొల్చారం మండలంలోని అన్ని గ్రామాల్లో వింత రోగంతో సంచరిస్తున్నాయి. కుక్కల గురించి పలుమార్లు అధికా రుల దృష్టికి తీసుకెళ్లిన పట్టిం చుకోని వైనం.. పగలు, రాత్రి గుంపులు గుంపులుగా తిరు గుతూ కుక్కలు, పిల్లలు, వృద్ధు లు, పశువుల పైన దాడులు భయాందోళనలో మండల ప్రజలు. మండలంలోని పలు గ్రామాల్లో వీధి కుక్కల సంఖ్య రోజుకి విపరీతంగా పెరిగి స్థాని కులకు భయాందోళనకు గురి చేస్తుంది అని ప్రజలు వాపోతు న్నారు ఈ క్రమంలో వీధి కుక్కల నియంత్రణకు చర్యలు ఏవి అని గ్రామస్తులు



అధికారులు ప్రశ్నిస్తున్నారు పగలు రాత్రి అనే తేడా లేకుండా వీధిలో ఇండ్ల ముందు, పాఠశాలలు, అంగన్వాడి భవనాల ముందు గుంపులు గుంపులుగా తిరు గుతూ ఆందోళనకు గురిచేస్తు న్నాయని స్థానికులు వాపో తున్నారు గ్రామంలో సంచ రించే అన్ని కుక్కలకు వింత రోగం సోకినట్లు గ్రామస్తులు తెలిపారు. గతంలో వింత రోగా నికి గురైన కుక్కలు చాలా మంది పైన దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటనలు ఇదివరకే చూసామన్నారు పిల్లలు వృద్ధులు, పాదా చారులపై కూడా దాడి చేసి గాయపరిచాయని అన్నారు. మనుషుల పైన కాకుండా పశువులు, కోళ్ళు, మూగజీ వులను సైతం గాయపరిచాయని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

### - పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద కుక్కల స్వైర విహారం...

పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాల వద్ద కుక్కలు తిరుగుతుండడం తల్లిదం డ్రుల్లో ఆందోళన కలిగిస్తుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కుక్కలకు సోకిన వ్యాధిని నియంత్రిం చేందుకు పశువైద్య, పంచా యితీ అధికారులు, కార్యదర్శులు సంయుక్త చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. అవసరమైతే కుక్కల నిర్బంధ టీకాల కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతు న్నారు. ఒకవేళ సమస్య తక్షణమే పరిష్కరించక పోతే పెద్ద ప్రమాదాలు జరగవచ్చని అన్నారు. కావున వీధి కుక్క లకు వింత రోగాలు నియంత్రిం చేందుకు తక్షణమే తగు చర్య లు చేపట్టాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# శ్రీశైలం వడ్డెర సత్రంలో దారుణం

### ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్య
### నెలరోజులుగా సత్రంలోనే ఉండడంపై అనుమానాలు
### దర్యాప్తు చేపట్టిన స్థానిక పోలీసులు

నంద్యాల,

శ్రీశైలంలో విషాద ఘటన చోటు చేసుకుంది. శ్రీశైలం వడ్డెర అన్నదాన సత్రంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. గత 3 రోజులుగా రూమ్ నుంచి బయటకు రాకపోవడంతో పాటు దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన సత్రం నిర్వాహకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని తలుపులు తెరచి చూడగా బాత్రూమ్‌లో ముగ్గురు మహిళలు, ఫ్యాన్‌కు ఇద్దరు పురుషులు ఉరివేసుకొని కనిపించారు. మృతులు సుధాకర్(36), గోగుల ఆదిలక్ష్మి(50), మల్లేశ్వరి(45), శ్రీదేవి(33), మణికంఠ(15)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు. శ్రీశైలం వడ్డెర సత్రంలో సంఘటనా స్థలాన్ని ఆలయ ఈవో శ్రీనివాసరావు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు, ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ పరిశీలించారు. సుధాకర్ కుటుంబ సభ్యులు.. గత నెల 28వ తేదీన శ్రీశైలం వడ్డెర సత్రం రూమ్ నెంబర్ 11లో రూ. 800 చెల్లించి అద్దెకు తీసుకున్నారు. రెండు రోజుల తర్వాత ఖాళీ చేయాలని సత్రం నిర్వాహకులు చెప్పినప్పటికీ.. అనారోగ్యంతో వచ్చామని, మరికొద్ది రోజులు ఉండి పూజలు చేయించుకుంటామని సుధాకర్ చెప్పినట్లు సమాచారం. రోజుకు 800 రూపాయలు చెల్లిస్తూ వ్డడెర సత్రంలోనే సుధాకర్ కుటుంబ సభ్యులు ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. మృతులు సత్యసాయి జిల్లా బత్తలపల్లి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. ఐదుగురి మృతదేహాలను కిందకు దించిన శ్రీశైలం పోలీసులు.. శవ పరీక్షల కోసం సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వడ్డెర సత్రం యాజమాన్యం.. యాత్రికులకు నెల రోజులపాటు రూమును ఎందుకు అద్దెకు ఇచ్చారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతిచెందిన వ్యక్తులు శ్రీశైలంలో నెల రోజులపాటు ఎందుకు ఉన్నారనే కోణంలోనూ విచారణ చేపట్టారు.

# నేడు అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభలు...

### - ఓటరు జాబితాలో పేర్లు, వివరాలను సరిచూసుకోవాలి....
### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమాసింగ్.....

మెదక్, ఆగస్టు 26(అక్షర కలం)

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా గురువారం నాడు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామసభలు, వార్డుసభలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభల్లో సంబంధిత పోలింగ్ కేంద్ర స్థాయి అధికారులు తమ పరిధిలోని ఓటరు జాబితాలను ప్రజల సమక్షంలో చదివి వినిపిస్తారని పేర్కొన్నారు. ఓటర్లు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకునేందుకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. అర్హులైన పౌరులు ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునేందుకు దరఖాస్తు నమూనా--6, పేరు తొలగింపు లేదా అభ్యంతరాల కోసం నమూనా--7, వివరాల సవరణ కోసం నమూనా--8నువినియోగించుకోవాలని సూచించారు. ఆచూకీ లేని, ఇతర ప్రాంతాలకు వెళ్లిన, మరణించిన, రెండు చోట్ల నమోదైన ఓటర్ల జాబితాలను కూడా గ్రామ, వార్డు సభల్లో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అందులో ఏవైనా తప్పులు ఉన్నట్లు గుర్తిస్తే తగిన ఆధారాలతో సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ జాబితాలతోపాటు అసంగత వివరాలు ఉన్న, గత ఓటరు జాబితాతో అనుసంధానం కాని ఓటర్ల వివరాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచి ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పారదర్శకత పాటించనున్నట్లు వెల్లడించారు.

అసంగత వివరాలు ఉన్న, గత ఓటరు జాబితాతో అనుసంధానం కాని ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. సంబంధిత పోలింగ్ కేంద్ర స్థాయి అధికారి ద్వారా ఓటరుకు లేదా వారి కుటుంబ సభ్యులకు నోటీసులు అందజేస్తారని పేర్కొన్నారు. నోటీసులో తెలిపిన తేదీ, సమయం, ప్రదేశంలో ఓటరు స్వయంగా విచారణకు హాజరై అవసరమైన అసలు ధ్రువపత్రాలను చూపించాలని సూచించారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు సమీప గ్రామ పంచాయతీ భవనం లేదా వార్డు కార్యాలయంలో విచారణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఎన్నికల నమోదు అధికారి లేదా సహాయ ఎన్నికల నమోదు అధికారి ఎదుట హాజరై ధ్రువపత్రాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం ఓటర్ల సేవల అంతర్జాల వేదిక ద్వారా కూడా సంబంధిత పత్రాలను ముందుగానే జతచేయవచ్చని తెలిపారు. 2026 అక్టోబర్ 1వ తేదీని అర్హత తేదీగా నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. 1987 జూలై 1కి ముందు జన్మించిన వారు ఎన్నికల సంఘం గుర్తించిన ధ్రువపత్రాల్లో ఏదైనా ఒకటి సమర్పించాలని పేర్కొన్నారు. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ ధ్రువపత్రంతోపాటు తల్లి లేదా తండ్రికి సంబంధించిన ధ్రువపత్రాల్లో ఏదైనా ఒకటి అందజేయాలని తెలిపారు. 2004 డిసెంబర్ 2 తరువాత జన్మించిన వారు తమ ధ్రువపత్రంతోపాటు తల్లిదండ్రులిద్దరి ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. శాశ్వత నివాస, అటవీ హక్కులు, కుల, జనన ధ్రువపత్రాలు, కుటుంబ నమోదుపత్రం, ప్రభుత్వ భూమి లేదా గృహ కేటాయింపు పత్రం, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు, పదో తరగతి లేదా ఇతర విద్యార్హత పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు కార్డు, పింఛను చెల్లింపు ఆదేశ పత్రం, జాతీయ పౌరుల నమోదుపత్రంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, జీవిత బీమా సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారని పేర్కొన్నారు. 2002 ప్రత్యేక సమగ్ర సవరణ జాబితాతో వివరాలు సక్రమంగా అనుసంధానమైన ఓటర్లు అదనపు ధ్రువపత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆగస్టు 10లోగా గణన పత్రాన్ని సమర్పించని వారు దావాలు, అభ్యంతరాల స్వీకరణ కాలంలో దరఖాస్తు నమూనా--6తోపాటు నిర్ణీత ప్రకటన పత్రాన్ని అందజేయవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని కలెక్టర్ కోరారు. పేరు నమోదు కాకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా సవరణకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియపై సందేహాలు లేదా సమస్యలు ఉంటే దూరవాణి సంప్రదింపుల నమోదు సేవ, జాతీయ ఓటరు సేవల ఫిర్యాదుల అంతర్జాల వేదిక ద్వారా లేదా 1950 ఉచిత సహాయ సంఖ్యను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఇరాన్‌పై ట్రంప్ ఆర్థిక యుద్ధం !

అమెరికా, ఇరాన్ యుద్ధంలో కొత్త అధ్యయం మొదలయ్యింది. ఇరాన్‌ను ఆయుధాలతో దెబ్బతీయడం కుదరని పని అని అమెరికాకు తెలిసొచ్చింది. దీంతో ఇక ఆర్థిక యుద్ధం మొదలు పెట్టింది. దీంట్లోనూ ప్రపంచ దేశాలను లాగే యత్నం చేస్తోంది. ఇరాన్‌తో సంబంధాలు పెట్టుకునే దేశాలపైనా ఆంక్షలు కొనసాగిస్తామని ట్రంప్ ప్రకటించారు. ఆయుధంతో పోరాటమైనా, ఆర్థిక పోరాటమైనా తన పంతమే నెగ్గాలన్నది ట్రంప్ వాదనగా ఉంది. నేను చెప్పినట్లు వినాలన్న ధోరణితో అమెరికా ఇప్పుడు ప్రపంచ దేశాలకు హెచ్చరికలు చేస్తోంది. ఈ క్రమంలో ఇరాన్‌పై మొన్నటి వరకు భౌతిక దాడులకు పాల్పడిన అమెరికా ఇప్పుడు రూటు మార్చింది. సరికొత్త ఆంక్షల పేరుతో టెహ్రాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని యోచిస్తున్నది. ఇందులో భాగంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెం ఇరాన్‌పై చరిత్రలోనే అత్యంత తీవ్రమైన ఆర్థిక ఆంక్షలను ప్రకటించారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌క్యాస్ట్' పేరుతో ఈ కొత్త ఆంక్షల ప్యాకేజీని ప్రకటించారు. కాగా, ఇరాన్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాలపై ప్రభావం చూపుతున్నది. పెరిగిన చమురు ధరలు జీవన వ్యయంపై ఆందోళనలను పెంచాయి. పెట్రోల్,డీజిల్ ధరలు ఏడాది క్రితం కంటే చాలా ఎక్కువగా ఉండంతో అమెరికాతో పాటు అన్ని దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. మరో వైపు ఇరాన్‌పై ఆంక్షలను ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు స్వాగతించారు. ఇరాన్ ఆర్థిక మూలాలను పూర్తిగా దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. టెహ్రాన్‌పై ఇది ఒక 'ఆర్థిక డి–డే' లాంటిదని హెచ్చరించారు. డిజిటల్ ఆస్తులు, టెక్నాలజీ, బంగారం, విమానయానం, నౌకా రవాణా వంటి కీలక రంగాలను ఈ ఆంక్షల పరిధిలోకి తీసుకొచ్చారు. ఇరాన్‌తో వ్యాపారం కొనసాగించే ఇతర దేశాలు, సంస్థలపై కూడా ద్వితీయ స్థాయి ఆంక్షలు విధించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీంతో పాటు ఇరాన్ చమురు ఆదాయం, ఆయుధాల సేకరణ, సైబర్ కార్యకలాపాలతో సంబంధం ఉన్న 60కి పైగా వ్యక్తులు, కంపెనీలు, నౌకలపై కూడా ఆంక్షలు విధించారు. ఇరాన్‌తో ఆర్థిక పోరులో ఇది చివరి అంకమని అమెరికా ప్రకటించింది. ఇరాన్‌తో సంబంధాలు తెంచుకోవాలని ప్రపంచ దేశాల నాయకులను కోరారు. మీరు మా వైపు ఉంటారా లేక మాకు వ్యతిరేకంగా ఉంటారా అని అల్టిమేటం జారీ చేశారు. ఇప్పటికే ఇరాన్‌కు మద్దతు ఇస్తున్న సుమారు 60 సంస్థలు, విదేశీ నౌకలపై అమెరికా నిఘా పెట్టింది. సహకరించే ఇతర దేశాలకూ ఆంక్షల భయం ఉంటుందని తెలిపారు. ఇరాన్‌తో ఆర్థికంగా భాగస్వామ్యం వహించే ఏ దేశమైనా ఏకాకిగా మిగిలిపోతుందని బెసెంట్ తెలిపారు. ఇరాన్‌పై కొన్నినెలలుగా దాడులు చేసిన అమెరికా ఇప్పుడు ఆర్థికంగా వెన్నువిరిచే ప్రయత్నాలు మొదలుపెట్టింది. అంతర్జాతీయంగా ఇరాన్‌కున్న ఆర్థిక సంబంధాలను తెంచేయడమే లక్ష్యంగా అగ్రరాజ్యం కొత్త ఆంక్షలను ప్రకటించింది. టెహ్రాన్‌తో సంబంధాలు కొనసాగిస్తూ, నగదు అక్రమ చలామణిలో దానికి తోడ్పడే దేశాలను డాలరు వ్యవస్థ నుంచి దూరం చేస్తామని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ప్రకటించారు. దీనికి ఇరాన్ దీటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కోవడానికి తమ వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార చర్యలు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ పై అమెరికా ఆంక్షలు విధించడం కొత్తేం కాదు. ఇరాన్‌కు ప్రపంచంతో ఉన్న ఆర్థిక జీవనాధారాన్ని తెగ్గొట్టడమే తాజా ఆంక్షల లక్ష్యమని బెసెంట్ ప్రకటించారు. అయితే యూఎస్ నుంచి ఎదురయ్యే ఒత్తిడిని తమ వాణిజ్య భాగస్వాములు గట్టిగా వ్యతిరేకిస్తారని టెహ్రాన్ విశ్వాసం వ్యక్తంచేసింది. ఈ మేరకు ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ గాలిబఫ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఇతర దేశాలతో ఇరాన్‌కున్న సంబంధాలను తెగ్గొట్టే స్థితిలో అమెరికా లేదన్నారు. అమెరికన్ల ప్రగల్భాలను ఎవరూ నమ్మరు. అమెరికా ఆంక్షలప్రకటనను పరిగణనలోకి తీసుకోబోమని మా వాణిజ్య భాగస్వాములు ఇప్పటికే మాకు సందేశాలు పంపారని పేర్కొన్నారు.యూఎస్ ప్రకటనపై ఇటు ఇరాన్ ప్రభుత్వం కూడా ఘాటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కొవడానికి మా వద్ద రెండేండ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార దాడులు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదనీజాదేహ్ మాట్లాడుతూ.. అమెరికా ఆంక్షలను ఎదుర్కొనేందుకు మేం సర్వసన్నద్ధంగా ఉన్నాం. శత్రువులు మాపై ఆర్థిక ఉగ్రవాద దాడికి పాల్పడాలని చూస్తున్నారు. కానీ, మా వద్ద కూడా తగిన సాధనాలు ఉన్నాయి. ఇకపై మాది కేవలం రక్షణెళి కాదు, శత్రువులు మా దాడి కోసం ఎదురుచూడాలని హెచ్చరించారు. అమెరికా ఆంక్షలను చైనా, రష్యా అంగీకరిం చలేదని, ఇతర దేశాలు కూడా ప్రతిఘటిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్



కార్యదర్శి మొహసెన్ రెజాయ్ మరింత ఘాటుగా స్పందించారు. అమెరికాకు సహకరించే ఏ దేశమైనా 'భూకంపం లాంటి' ప్రతీకారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పొరుగు దేశాలు సహకరిస్తే పర్షియన్ గల్ఫ్ లేదా హార్ముజ్ జలసంధి నుంచి చుక్కనూనె కూడా బయటకు వెళ్లనివ్వబోమని తేల్చిచెప్పారు. మరోవైపు ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదానీజాదేహ్ కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు మరో ఓటమి తప్పదు. వాషింగ్టన్ విధించిన కొత్త ఆంక్షలను ఎదుర్కోవ డానికి మా వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉంది. ఇరాన్ ప్రజలు, దేశ అధికారుల సంకల్పాన్ని పరీక్షించడానికి వారు చేయగలిగిందంతా చేశారు. కానీ ప్రతిసారీ విఫలమయ్యారని యూఎస్‌కు కౌంటర్ ఇచ్చారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట 60 సంస్థలు, వ్యక్తులు, నౌకలపై అమెరికా ఆంక్షలు విధించింది. ఇరాన్ సైనిక కార్యకలాపాలు, పెట్రోలియం, పెట్రోకెమికల్ వాణిజ్యంతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ వాటిని ప్రకటించింది.

# కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

## ట్రావెల్స్ బస్సులోని ఆరుగురు మృతి

సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కోదాడ మండలం దొరకుంట శివారులో ఆగిఉన్న కంటైనర్ లారీని ఢీకొట్టింది. ఈ ఘటన బుధవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. కాగా.. ఈ ఘటనలో ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తున్న ఆరుగురు మరణించారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.ప్రమాదం సమయంలో ట్రావెల్స్ బస్సులో 42మంది ప్రయాణికులు ఉన్నారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నట్లు తెలిసింది. అయితే, చికిత్స పొందుతున్న వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉండటంతో బస్సులో సీట్ల మధ్య కొందరు ప్రయాణికులు ఇరుక్కుపోయారు. వారిని బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.ప్రమాదం కారణంగా హైదరాబాద్ -- విజయవాడ మార్గంలో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అయితే, ప్రమాదానికి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమా..? అతివేగం కారణమా అనే విషయాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బస్సు వేగంగా వచ్చి కంటైనర్ ను బలంగా ఢీకొనడంతో ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.



# రేవంత్ పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ లేదు: హరీష్ రావు

రాష్ట్రంలో భేషరతుగా సెక్షన్ 22ఏ నిషేధిత జాబితా నుంచి ప్రజల ఆస్తులను తొలగించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీశ్‌రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని, ప్రభుత్వం మెడలు వంచైనా బాధితులకు న్యాయం చేసే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ ఎస్ఆర్ఎస్ఏ కమ్యూనిటీ హాలులో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన సెక్షన్ 22ఏ బాధితుల ముఖాముఖి సమావేశంలో హరీశ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజల సంక్షేమమే కేంద్రంగా పాలన సాగితే, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో భూములు, రియల్ ఎస్టేట్ దోపిడీయే కేంద్రంగా నిర్ణయాలు జరుగుతున్నాయని హరీశ్‌రావు విమర్శించారు. రాత్రికి రాత్రే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి ఎకరాలను, ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను, కాలనీలకు కాలనీలను సెక్షన్ 22ఏ జాబితాలో చేర్చడంతో ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు హైడ్రా కూల్చివేతలు





ఉంటాయో, ఎప్పుడు 22ఏ పేరుతో ఇబ్బందులు వస్తాయో తెలియక సామాన్యులు భయంతో బతుకుతున్నారని, దీనివల్ల బ్యాంకు లోన్లు కూడా రాక ప్రజలు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. 2008లోనే అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్సీ) చట్టం రద్దయిందని, ప్రజలు అన్ని అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్న తర్వాత ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా ఆ భూములను నిషేధిత జాబితాలో పెట్టడం దుర్మార్గమని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం చేసిన తప్పునకు ప్రజలు ఎందుకు దరఖాస్తులు పట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరగాలని నిలదీశారు. 22ఏ తొలగింపు పేరుతో అధికార పార్టీ నాయకుల బ్రోకర్లు కాలనీల్లో తిరుగుతూ 30 శాతం వరకు కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. బాధితులు ఎవరూ దళారులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వొద్దని, సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో సెక్షన్ 22ఏపై ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజల పక్షాన పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.

# ఆక్రమణలపై కొరడా సరే.. పౌరుల హక్కుల మాటేమిటి?

## హైడ్రా చర్యల్లో చట్టబద్ధమైన ప్రక్రియ తప్పనిసరి..

## బుల్డోజర్ కంటే ముందు నోటీసు ఉండాలి!

హైదరాబాద్ నగరంలో దశాబ్దాలుగా చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికావడం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. సహజ వనరులను పరిరక్షించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన 'హైడ్రా'లక్ష్యం ఎంత సమర్థనీయమైనదైనా, ఏ వ్యవస్థ కూడా చట్టానికి అతీతం కాదు. ప్రజా ప్రయోజనాల పేరుతో పౌరుల ప్రాథమిక హక్కులను, చట్టబద్ధమైన ప్రక్రియను పక్కనపెట్టడం రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధం. ఇటీవల కొండాపూర్‌లోని ప్రైవేటు పట్టా భూమిలో ముందస్తు భౌతిక సర్వే చేయకుండా, కనీస నోటీసులు ఇవ్వకుండా కాంపౌండ్ వాల్ కూల్చివేయడం పై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేయడం ప్రభుత్వ యంత్రాంగానికి ఒక స్పష్టమైన హెచ్చరిక.ఈ వ్యవహారంలో వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. తహసీల్దార్ ఆదేశాలతోనే చర్యలు చేపట్టామని హైడ్రా అధికారులు పేర్కొంటే, తాము అలాంటి కూల్చివేత ఉత్తర్వులు ఇవ్వలేదని తహసీల్దార్ స్వయంగా న్యాయస్థానానికి వివరించడం గందరగోళానికి దారితీస్తోంది. అసలు ఏ





రికార్డుల ఆధారంగా నిర్ధారించారు, సర్వే ఎవరి పర్యవేక్షణలో జరిగింది, సంబంధిత పౌరుడికి తన వాదన వినిపించే అవకాశం ఎందుకు ఇవ్వలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆక్రమణదారుడు ఎంతటి బలవంతుడైనా చర్యలు తీసుకోవాల్సిందే, కానీ సరైన ఆధారాలు లేకుండా చట్టబద్ధమైన ప్రైవేటు ఆస్తిని కూల్చివేస్తే అది వ్యవస్థే చేసే మరో రకమైన ఆక్రమణగా మారుతుంది. న్యాయస్థానాలు వరుసగా వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను కేవలం విమర్శలుగా కాకుండా, పాలనా వ్యవస్థలోని లోపాలను సరిదిద్దుకునే అవకాశంగా ప్రభుత్వం భావించాలి.ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన ప్రక్రియ అనేది ప్రభుత్వానికి ఆటంకం కాదు, అది అధికార దుర్వినియోగం నుంచి సామాన్య పౌరుడికి లభించే ఏకైక రక్షణ కవచం. భూ రికార్డుల సమగ్ర పరిశీలన, సంబంధిత శాఖల సంయుక్త భౌతిక సర్వే, లిఖితపూర్వక నోటీసులు, అభ్యంతరాల పరిశీలన వంటి పద్ధతులను తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం హైడ్రాకు స్పష్టమైన ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని రూపొందించాలి. పొరపాటున ఒక నిర్దోషి ఆస్తి కూల్చివేతకు గురైతే నష్టపరిహారం ప్రజల పన్నుల సొమ్ము నుంచే వెళ్తుంది కాబట్టి, ఇటువంటి తప్పిదాలకు పాల్పడే అధికారుల వ్యక్తిగత జవాబుదారీతనాన్ని నిర్ధారించాలి. బుల్డోజర్ ఎంత వేగంగా దూసుకువెళ్లినా, ప్రజాస్వామ్య వ్యవస్థ మాత్రం రాజ్యాంగ నిబంధనలు, సహజ న్యాయసూత్రాల మేరకే ముందుకు సాగాలి.ఆక్రమణలను కూల్చే ముందు అధికారులు తమ పరిధిని, రాజ్యాంగ హద్దులను గుర్తుంచుకోవడమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష.

# ప్రతిపక్షాలను వేధించేందుకే ఎథిక్స్ కమిటీ: వేముల ప్రశాంత్ రెడ్డి

ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేందుకే ఎథిక్స్ కమిటీని ఉపయోగిస్తున్నారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని ఎథిక్స్ కమిటీకి నివేదించడాన్ని తీవ్రంగా ఖండించారు.కౌశిక్ రెడ్డి వ్యవహారంపై ఎథిక్స్ కమిటీ విచారణకు ముందుగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేల అసెంబ్లీ వ్యాఖ్యలు, ప్రవర్తనపై కూడా విచారణ జరపాలని ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అధికార పక్షానికి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయం ఉండకూడదని, ఎథిక్స్ కమిటీ రాజకీయ కమిటీగా మారకూడదని అన్నారు.అసెంబ్లీలో పలువురు కాంగ్రెస్ సభ్యులు అనుచిత వ్యాఖ్యలు, అభ్యంతరకరమైన హావభావాలు చేసినప్పటికీ వాటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో చర్యలు లేకుండా ప్రతిపక్ష సభ్యులపై మాత్రమే ఎథిక్స్ కమిటీ ద్వారా చర్యలు తీసుకోవడం కక్ష సాధింపు చర్యేనని విమర్శించారు.రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు, కాంట్రాక్టు బిల్లుల చెల్లింపులు, ఫ్యూచర్ సిటీ, హైడ్రా, భూవ్యవహారాలు తదితర అంశాలపై వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణకు సిద్ధం కావాలని ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలు, మంత్రులు చేసిన ఆరోపణలపైనా విచారణ కమిషన్లు ఏర్పాటు చేయాలని కోరారు.రైతు రుణమాఫీ, ఆరు గ్యారంటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హామీల అమలుపై ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని ఆయన విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో సీఎం నైతికత గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. డైవర్షన్ రాజకీయాల్లో భాగంగానే ఎథిక్స్ కమిటీ అంశాన్ని ప్రభుత్వం ముందుకు తెస్తోందని ఆరోపించారు.ఈ నెల 29న జరిగే ఎథిక్స్ కమిటీ సమావేశానికి తాము హాజరవుతామని, అయితే ముందుగా సీఎం, మంత్రులను విచారణకు పిలవాలని డిమాండ్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని వేముల ప్రశాంత్ రెడ్డి హితవు పలికారు. సమావేశంలో ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ కే. సంజయ్, అనిల్ జాదవ్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట





## సాత్విక్ చిరాగ్ శెట్టి జోడీ ఓటమి

బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్?షిప్?లో భారత షట్లర్లు సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి ద్వయం పోరాటం ముగిసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్?లో సాత్విక్-చిరాగ్ శెట్టి జోడీ ఓడిపోయింది. ఈ ద్వయం వరల్డ్ నెం 3 జోడీ లియాంగ్ వి కెన్- వాంగ్ చంగ్ (చైనా)ను క్వార్టర్స్?లో ఢీ కొట్టింది. వరుస సెట్లలో 18-21 9-21 తేడాతో భారత ద్వయం ఓడిపోయింది. దీంతో వరల్డ్ ఛాంపియన్?షిప్స్?లో మూడో పతకం నెగ్గాలన్న సాత్విక్-చిరాగ్ ఆశలు ఆవిరయ్యాయి. సొంత అభిమానుల మధ్య భారీ అంచనాలతో ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో, భారత జోడీ సాత్విక్ - చిరాగ్, చైనాకు చెందిన లియాంగ్ వీ కెంగ్ - వాంగ్ చాంగ్?తో తలపడ్డారు. మ్యాచ్ తొలి సెట్? హోరాహోరీగా సాగింది. తొలి నుంచే ఇరు జట్ల ఆటగాళ్లు అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీపడి పాయింట్లు సాధించడంతో ఆట ఉత్కంఠభరితంగా సాగింది. అయితే భారత జోడీ గట్టిగా పోరాడినప్పటికీ, మొదటి సెట్‌ను చైనా ద్వయం 21- 18తో కైవసం చేసుకుంది. దీంతో రెండో సెట్‌లో సాత్విక్ - చిరాగ్ కమ్?బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశించారు. కానీ, మొదటి సెట్ విజయం ఇచ్చిన ఉత్సాహంతో చైనా జోడీ రెండో సెట్ ఆరంభం నుంచే తమ ఆధిపత్యాన్ని కొనసాగించింది. మరింత దూకుడు పెంచి ధనాధన్ షాట్లతో పాయింట్లు సాధించింది. దీంతో చైనా జోడీ వరుసగా రెండో సెట్?ను కూడా సొంతం చేసుకుంది. ఫలితంగా లియాంగ్ వీ కెంగ్ – వాంగ్ చాంగ్ ద్వయం సెమీఫైనల్?కు అర్హత సాధించడమే కాకుండా, పతకాన్ని ఖాయం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ పతకం తీసుకొస్తుందని అభిమానులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. కానీ ఇలా క్వార్టర్స్?లోనే ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించడంతో అభిమానులు నిరాశకు లోనయ్యారు. ఇటీవల సింగపూర్ ఓపెన్ వంటి అంతర్జాతీయ టోర్నమెంట్లలో టైటిల్స్ గెలిచి అద్భుతమైన ప్రదర్శన చేసిన ఈ జోడీ, సొంత గడ్డపై ఓడిపోవడం భారత అభిమానులను నిరుత్సాహానికి గురిచేస్తుంది. కాగా, గురువారం మహిళల సింగిల్స్?లో పీవీ సింధు కూడా ప్రీ క్వార్టర్స్?లో ఓడిపోయింది.

## భారీ స్కోర్ వద్ద భారత్ డిక్లేర్డ్!

### ధ్రువ్ జురెల్ అజేయ శతకం

శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా భారీ స్కోర్ చేసింది. ధ్రువ్ జురెల్(177 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 115 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగడంతో తొలి ఇన్నింగ్స్‌ను భారత్ 503/9 భారీ స్కోర్ వద్ద డిక్లేర్డ్ చేసింది. రిషభ్ పంత్(89 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. తొలి రోజు ఆటలో దేవదత్ పడిక్కల్(193 బంతుల్లో 12 ఫోర్లతో 117) సెంచరీతో చెలరేగగా.. శుభ్‌మన్ గిల్(108 బంతుల్లో 6 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీతో రాణించిన సంగతి తెలిసిందే. శ్రీలంక బౌలర్లలో అసితా ఫెర్నాండో(4/106) నాలుగు వికెట్లు తీయగా..ప్రభాత్ జయసూర్య కేశర నువాంత్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. లాహిరు కుమారాకు ఒక వికెట్ దక్కింది. అనంతరం శ్రీలంక బ్యాటింగ్‌కు దిగగా 2 బంతులు పడగానే వర్షం అంతరాయం కలిగించింది. ఆ తర్వాత ఆట తిరిగి ప్రారంభం కాగా.. శ్రీలంక 3 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 8 పరుగులు చేసింది. లాహిరు ఉడారా(1) ప్రసిధ్ కృష్ణ ఔట్ చేయగా.. ప్రభాత్ జయసూర్య(2)ను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చాడు. వర్షం కారణంగా రెండో రోజు 56 ఓవర్ల ఆటనే సాధ్యమైంది. 300/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓవర్‌నైట్ బ్యాటర్ సారాన్ష్ జైన్(6) రెండు పరుగులు మాత్రమే చేసి అసితా ఫెర్నాండో బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. దాంతో తొలి రోజు ఆటలో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన రిషభ్ పంత్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగాడు. ధ్రువ్ జురెల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. తనదైన శైలిలో చెలరేగిన ఈ జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. ముఖ్యంగా పంత్ భారీ షాట్లతో లంకబౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో పంత్ 81 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకోగా.. ధ్రువ్ జురెల్ 97 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. దాంతో భారత్ 419/6 స్కోర్ వద్ద లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో పంత్ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. అయితే అతన్ని కుశార నువాంత క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో ఏడో వికెట్‌కు నమోదైన 112 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి మానవ్ సుతార్ రాగా.. ధ్రువ్ జురెల్ తన జోరును కొనసాగించాడు. ఆచితూచిన ఆడిన మానవ్ సుతార్(18)ను ప్రబాత్ జయసూర్య కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చగా.. సిరాజ్‌తో కలిసి ధ్రువ్ జురెల్ రెండో సెషన్‌ను ముగించాడు. వర్షం కారణంగా కాస్త ముందుగానే ఈ సెషన్ ముగిసింది.

## పంత్ సరికొత్త చరిత్ర..

భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మరో అరుదైన చారిత్రాత్మక రికార్డును సాధించాడు. విదేశాల్లో లేదా న్యూట్రల్ వేదికల్లో జరిగిన టెస్టుల్లో భారత వికెట్ కీపర్‌గా అత్యధిక పరుగులు సాధించిన లెజెండరీ క్రికెటర్ ఎంఎస్ ధోనీ పేరిట ఉన్న ఆల్ టైమ్ రికార్డును పంత్ బ్రేక్ చేశాడు. కొలంబో వేదికగా శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్ట్ రెండో రోజు ఆటలో పంత్ ఈ ఘనతను నమోదు చేశాడు. ఈ విభాగంలో 2500 పరుగుల మార్కును దాటిన పంత్, ధోనీ సాధించిన 2496 పరుగుల రికార్డును అధిగమించి అగ్రస్థానంలో నిలిచాడు. ధోనీ 32.84 సగటుతో ఆ పరుగులు చేయగా, పంత్ దాదాపు 42 సగటుతో ఈ మైలురాయిని అందుకోవడం గమనార్హం. ఈ లిస్టులో ఫరూక్ ఇంజనీర్ (1209 రన్స్), సయ్యద్ కిర్మాణి (1109 రన్స్), కిరణ్ మోరే (901 రన్స్) తర్వాతి స్థానాల్లో నిలిచారు.. ఈ రికార్డు నమోదు కావడానికి ఒక రోజు ముందు పంత్ మైదానంలో తీవ్ర గాయానికి లోనయ్యాడు. మొదటి రోజు ఆట మూడో సెషన్‌లో శ్రీలంక పేసర్ లహిరు కుమార వేసిన షార్ట్ పిచ్ బంతిని పుల్ చేసే క్రమంలో పంత్ ఎడమ చేతి మణికట్టుకు గాయం అయింది. నొప్పితో విలవిల్లాడిన పంత్ కు భారత జట్టు ఫిజియో ఐస్ ప్యాక్ పెట్టి కట్టు కట్టినట్లు తెలుస్తోంది. అయినప్పటికి తీవ్ర అసౌకర్యంగా అనిపించడంతో 15 బంతుల్లో 3 పరుగులు చేసిన తర్వాత 58వ ఓవర్లో పంత్ రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగాడు. గాయం తీవ్రత భయపెట్టినప్పటికీ, రెండో రోజు ఉదయం భారత్ ఆరో వికెట్ కోల్పోయిన తర్వాత పంత్ తిరిగి బ్యాటింగ్ కు వచ్చాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA



## వివాహబంధంతో ఒక్కటైన అర్జున్ రాంపాల్,గాబ్రియెల్లా

బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ మరోసారి పెళ్లి బంధంలోకి అడుగుపెట్టారు. 'ధురంధర్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో విలన్‌గా మరింత గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ రాంపాల్.. తన ప్రియురాలు, మోడల్, నటి గాబ్రియెల్లా డెమెట్రియాడెస్‌ను అధికారికంగా వివాహం చేసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా సహజీవనం చేస్తున్న ఈ జంట తాజాగా తమ బంధానికి అధికారికంగా మూడుముళ్ల బంధంతో ముగింపు పలికింది. అర్జున్ రాంపాల్, గాబ్రియెల్లా డెమెట్రియాడెస్‌లు ఉత్తర గోవాలోని మపుసా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నట్లు సమాచారం. సాయంత్రం 4 గంటల సమయంలో ఈ జంట కార్యాలయానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. పెళ్లి సందర్భంగా ఇద్దరూ ఎలాంటి హంగూ ఆర్భాటాలకు వెళ్లకుండా చాలా సింపుల్‌గా సాధారణ దుస్తుల్లో కనిపించారు. రిజిస్టర్ మ్యారేజ్ సమయంలో కుటుంబ సభ్యులు, కొందరు స్నేహితులు, అత్యంత సన్నిహితులు మాత్రమే వారితో ఉన్నట్లు సమాచారం. గోవాలో అమల్లో ఉన్న యూనిఫామ్ సివిల్ కోడ్ నిబంధనల ప్రకారం వీరి వివాహం నమోదు చేసినట్లు మపుసా సబ్-రిజిస్ట్రార్ సూరజ్ వెర్నేకర్ వెల్లడించారు.

## స్పిరిట్ కోసం భారీగా పారితోషికం డిమాండ్

### నటి దీపికా పదుకొణెపై ప్రణయ్ ఆరోపణలు

ప్రభాస్ హీరోగా సందీప్ వంగా దర్శకత్వంలో రానున్న చిత్రం 'స్పిరిట్' నుంచి దీపికా పదుకొణె వైదొలగడంపై అప్పట్లో తీవ్ర చర్చ జరిగింది. తాజాగా సందీప్ సోదరుడు ప్రణయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆమె ప్రాజెక్ట్‌ను నుంచి వెళ్లిపోవడానికి కారణాన్ని పంచుకోవడంతో ఈ విషయం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. దీపిక ఈ సినిమా నుంచి వైదొలగడానికి కారణాన్ని ప్రణయ్ వివరించారు. తన డేట్స్ సర్దుబాటు చేయడంతో పాటు దీపిక భారీ పారితోషికం అడిగారని చెప్పారు. అలాగే సినిమా లాభాల్లో 10 శాతం వాటా అడిగారని తెలిపారు. ఈ కామెంట్స్ ఒక్క రోజుల్లోనే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా మారాయి. తాజాగా దీనిపై ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేసి తన స్పందనను పరోక్షంగా తెలిపారు. 'ఒక మహిళ ఇలాంటి డిమాండ్‌లు చేస్తే సహించలేకపోతున్నారు. ఆమె నో చెప్పడం వల్ల ఈగో సమస్యలు వచ్చాయి. ఇది కేవలం పురుషాధిక్య అహంకార సమస్య మాత్రమే అని ఇన్‌స్టాలో ఒకరు పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేయడం ఇప్పుడు వైరల్ అవుతోంది. హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న 'స్పిరిట్' లో మొదట దీపికను ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు సందీప్ ఆమెతో ఏడాదిన్నర వర్క్ చేశారు. అయితే ఆ తర్వాత దీపిక స్థానంలోకి త్రిప్తి దిమ్రిని తీసుకున్నారు. ఆ సమయంలో దీపిక ఈ కథను లీక్ చేశారనే ఆరోపణలు కూడా వచ్చాయి.



## ఇరుముడి బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్

మాస్ మహారాజా రవితేజ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇరుముడి' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో మంచి జోష్‌లో దూసుకెళ్తుంది. రిలీజ్ అయిన ఫస్ట్ డేనే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా.. ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందనతో భారీ వసూళ్ల దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో 'ఇరుముడి'కు సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే పూర్తి నమ్మకంతో ముందుకు వెళ్లినట్లు సమాచారం. కథ, కాన్సెప్ట్‌పై నమ్మకం ఉన్నప్పటికీ.. ఓటీటీ రైట్స్ విషయంలో సినిమా స్టార్టింగ్‌లో మాత్రం అనుకున్న స్థాయిలో ఆసక్తి కనిపించలేదనే ప్రచారం జరిగింది. ముఖ్యంగా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ తొలుత 'ఇరుముడి' డిజిటల్ రైట్స్‌పై పెద్దగా ఆసక్తి చూపలేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపించింది. అయినప్పటికీ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్కడా వెనక్కి తగ్గకుండా.. కథ, రవితేజ పాత్ర, శివ నిర్వాణ టేకింగ్‌పై ఉన్న నమ్మకంతో ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. సినిమా ప్రమోషన్స్ మొదలైన తర్వాత పరిస్థితులు మారినట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ముఖ్యంగా 'ఇరుముడి' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తర్వాత సినిమాపై ఒక్కసారిగా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరగడంతో పాటు, ఈ చిత్రంలో రవితేజను ఇంతకుముందెన్నడూ చూడని విధంగా కొత్త తరహా పాత్రలో చూపిస్తున్నారనే విషయం బయటకు రావడంతో ప్రేక్షకుల్లో అంచనాలు ఈ మూవీపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ క్రేజ్‌ను గమనించిన నెట్‌ఫ్లిక్స్.. ఆ తర్వాత 'ఇరుముడి' డిజిటల్ రైట్స్ కొనుగోలుకు ఆసక్తి చూపినట్లు ప్రచారం జరుగుతోంది. చివరకు మైత్రీ మూవీ మేకర్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని ఓటీటీ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు ప్రస్తుతం సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పాదయాత్రను జయప్రదం చేయండి..--సిపిఎం

**అక్షరకలం బిబినగర్**



జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 29, 30, 31 తేదీలలో జరిగే పాదయాత్ర ను జయప్రదం చేయాలని సిపిఎం బిబినగర్ మండల కార్యదర్శి బండారు శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో పెండింగ్ లోఉన్న ప్రాజెక్టు సమస్యలు పరిష్కరించాలని జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు బడ్జెట్ కేటాయించి పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో జిల్లాలో ఉన్న ప్రాజెక్టులు కాలువలు పూర్తిచేసి రైతులకు సాగు త్రాగునీరులు అందిస్తామని చెప్పిన నేటికీ పూర్తి చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సాగు త్రాగునీరు అందించే విధంగా రాష్ట్రంలో జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు కాలువను పూర్తి చేస్తామని మాటలు చెప్పిన నేటికీ జిల్లాలో సంవత్సరల తరబడిగా పునాదిగాని గాని కాలువ పనులు పెండింగ్లో ఉన్నదని అన్నారు. సిపిఎం పార్టీ ఆందోళన పోరాటాలు చేసిన సందర్భంలో ఎన్నో కొన్ని నిధులు ఇస్తూ పనులు అవుతున్నాయి అన్నట్టుగా ప్రభుత్వం చేస్తున్నదని చిత్తశుద్ధితో బడ్జెట్ కేటాయించి రైతుల సంక్షేమం కోసం ఆలోచన చేసి వెంటనే పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయవలసిన అవసరం ఉన్నదని పెండింగ్ ప్రాజెక్టుల సాధనకై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 29, 30, 31 తేదీల్లో జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని అదేవిధంగా తేదీ, 31న ఇందిరా పార్కు దగ్గర జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బండారు శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పొన్నాల మహేష్, తోకల రఘుపతి, సోమవారం శోభ, మన్నె నవీన్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత రహదారి సురక్షిత జీవితం --సిఐ మన్మధ కుమార్




**అక్షర కలం, చౌటుప్పల్**

చౌటుప్పల్ లింగోజిగూడెం గ్రామ పరిధిలోని శ్రీనిధి కంపెనీ సమీపంలో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రామ్ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.. చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మన్మధ కుమార్,పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి,సీట్ బెల్ట్ తప్పనిసరి,ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి,అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, కు దూరంగా ఉండాలి అని తెలియజేశారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఉద్యోగస్తులు,ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# గ్రామం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి



**ఆత్మకూరు (ఎం) అక్షరకలం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామం అభివృద్దే లక్ష్యంగా డోజర్ బండి తో సిసి రోడ్ల చుట్టూ ఉన్న చెట్లను,రాళ్లను తొలగిస్తున్న సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ, వీధిలైట్లు,రేషన్ కార్డులు,పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని గ్రామ ప్రజలకు అందే విధంగా చూస్తానని ఆయన అన్నారు గ్రామంలో ఉన్న ప్రతి వార్డు తిరుగుతూ వార్డులో ఉన్న సమస్యలన్నిటిని తెలుసుకొని పరిశుభ్రత చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవరకొండ ఆర్టీసీ డిపో నుంచి హైదరాబాద్‌కు స్పెషల్ బస్సులు

**అక్షరకలం దేవరకొండ:**



రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవరకొండ – హైదరాబాద్ రూట్లో ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ విజయకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28, 31 తేదీలలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఈ స్పెషల్ సర్వీసులను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. పండుగ రద్దీ దృష్ట్యా నడిపే ఈ ప్రత్యేక బస్సులలో సాధారణ ఛార్జీ కంటే 50 శాతం అదనపు ఛార్జీలు వర్తిస్తాయని డిఎమ్ స్పష్టం చేశారు. దేవరకొండ డిపో పరిధిలోని ప్రయాణికులు, సోదరీసోదమణులు ఈ రవాణా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని సురక్షితంగా ప్రయాణించాలని ఆమె కోరారు.

# గొట్టిపర్తి లోఎస్సీ కమిటీ హాల్ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినితి పత్రం అందజేసిన ;అరుంధతి యువజన సంఘం సభ్యులు

**తుంగతుర్తి ఆగస్టు 26 (అక్షర కలం)**

తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని బుధవారంఅరుంధతి యువజన సంఘం సభ్యులు తిరుమలగిరి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సామాజిక కార్యక్రమాలకు అనువైన భవనం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీంతో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుంధతి యువజన సంఘం నాయకులు చింతకుంట్ల విట్టల్, మందుల కృష్ణ, గా డిపే ల్లి శ్రీనివాస్, మాచర్ల మహేష్ చింతకుంట్ల ఎల్లేష్ ,చింతకుంట్ల గోపి, మాచర్ల నవీన్, మాచర్ల ఉపేందం పాల్గొన్నారు.



# కేజీబీవీలో దారుణం

## ఉపాధ్యాయుల వేధింపులు తట్టుకోలేక ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం !

## క్లాస్‌రూమ్‌లోనే తీవ్ర అవమానం

## రసాయనం తాగిన బైపీసీ విద్యార్థినులు

## దేవరకొండ ఆస్పత్రిలో చికిత్స

## యాజమాన్యం నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల అగ్రహం

**అక్షరకలం దేవరకొండ**





కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాలలో ఉపాధ్యాయుల తీరు తీవ్ర కలకలం రేపింది. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం (బైపీసీ) చదువుతున్న ఇద్దరు విద్యార్థినులను అధ్యాపకులు పరుష పదజాలంతో దూషించి, అందరి ముందూ హేళన చేయడంతో తీవ్ర మానసిక వేదనకు గురై వారు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది.

**చదువు ఒత్తిడి.. ఉపాధ్యాయుల వేధింపులు..**

బాధితురాలు అదిరాల వైష్ణవి మీడియా కు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంగ్లీష్ మీడియం బోధన అర్థం చేసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, జువాలజీ పీరియడ్‌లో లెక్చరర్ అడిగిన ప్రశ్నలకు పూర్తి సమాధానం చెప్పలేకపోవడంతో తనను గంటల తరబడి నిలబెట్టి పనిష్మెంట్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేసింది. మరో విద్యార్థిని బాషిపాక భాను సైతం క్లాస్‌కు ఆలస్యంగా వచ్చిందనే కారణంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు బయటే నిలబెట్టారని తెలిపింది. తరగతి గదిలో తోటి విద్యార్థులందరి ముందూ పరుష పదజాలంతో నిందిస్తూ "ఫస్ట్ ఇయర్ బ్యాచ్‌లోనే మీరు వరస్ట్ బ్యాచ్" అని తీవ్రంగా అవమానించడంతో ఇద్దరు విద్యార్థినులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.

**పాఠశాల ప్రాంగణంలోనే రసాయనం సేవనం..**

అందరి ముందూ జరిగిన ఈ పరాభవాన్ని తట్టుకోలేక మంగళవారం సాయంత్రం వేళ పాఠశాల ప్రాంగణంలోనే హెయిర్ కేర్ రసాయనం తాగినట్లు వైష్ణవి వెల్లడించింది. రసాయనం తాగిన అనంతరం విద్యార్థినులు వాంతులు చేసుకోవడంతో తోటి విద్యార్థినులు గమనించి వెంటనే పాఠశాల సిబ్బందికి సమాచారం అందించారు.

**ఆస్పత్రికి తరలింపులో తీవ్ర జాప్యం..**

సంఘటన జరిగిన వెంటనే విద్యార్థినులను ఆస్పత్రికి తరలించకుండా పాఠశాల యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం వహించిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. బాధితుల ఆరోగ్యం క్షీణించాకే, రాత్రి వేళ దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో భానును మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

**బాధితుల తల్లిదండ్రుల ఆవేదన**

"తప్పు చేస్తే మందలించాలి గానీ, పిల్లలను అందరి ముందూ హేళన చేసి పరువు తీస్తారా? వారి ప్రాణాల మీదికి తెస్తారా? బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**బలవంతపు లేఖ?**

ఈ దుర్ఘటనపై పాఠశాల యాజమాన్యం కప్పిపుచ్చే ప్రయత్నం చేసిందని విద్యార్థిని సంచలన ఆరోపణలు చేసింది. "మాకు పాఠశాలతో ఎలాంటి సంబంధం లేదు. మేమే స్వయంగా ఈ చర్యకు పాల్పడ్డాం" అని లేఖ రాయించుకున్నారని, తమపై నింద పడకుండా ఉండేందుకే సిబ్బంది ఇలా వ్యవహరించారని బాధితురాలు పేర్కొంది.

**సమగ్ర విచారణకు డిమాండ్..**

ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు, బంధువులు బాధ్యులైన జువాలజీ లెక్చరర్, సూపరింటెండెంట్, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల అధికారులపై సమగ్ర విచారణ జరిపి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# 28 నుంచి ఇందిరమ్మ ఇళ్ల లాటరీ

## రోజుకు నాలుగు నియోజకవర్గాల్లో నిర్వహణ

**హైదరాబాద్,**

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా హైదరాబాద్ పరిధిలో నిర్మించనున్న ఇండ్ల కేటాయింపు లాటరీ పక్రియ ఈ నెల 28 నుంచి 31 వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రతి రోజూ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు చొప్పున 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగు రోజుల పాటు ఈ పక్రియను చేపట్టనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ విపి గౌతం తెలిపారు. ఈ లాటరీ పక్రియనంతటినీ యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని, ఎటువంటి అనుమానాలు, అపోహలకు తావివ్వకుండా పూర్తి పారదర్శకంగా లాటరీ డ్రా తీసేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థలాభావం భద్రతా ఏర్పాట్లు తదితర కారణాల వలన లాటరీ కేంద్రాల్లోకి దరఖాస్తు దారులందరినీ అనుమతించలేమని, అయితే, ఆయా కేంద్రాల వద్ద లాటరీ జరుగుతున్న తీరును ప్రజలందరూ స్క్రీన్లపై వీక్షంచేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లాటరీ పక్రియ ప్రత్యక్ష ప్రసారాన్ని వెబ్ సైట్ లోనూ హౌసింగ్ డిపార్ట్ మెంట్ సోషల్ మీడియా హ్యాండిల్స్ బిణరట.నౌతిఇతిజీ తో ఉన్న ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ ల ద్వారా చూడవచ్చని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ పథకం కింద ఇండ్లు కావాలనుకునే వారి నుంచి ఈ నెల 15 వరకు దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. వచ్చిన దరఖాస్తులన్నిటినీ పరిశీలించడమే కాకుండా, అనర్హులుగా గుర్తించిన వారి నుంచి అభ్యంతరాలను కూడా తీసుకుని పరిష్కరించినట్లుగా వైస్ ఛైర్మన్ వి పి గౌతం తెలిపారు.

# గుండెపోటుతో బిటెక్ విద్యార్థి మృతి

## జిన్నారం గ్రామానికి చెందిన వాడిగా గుర్తింపు

హైదరాబాద్, గుండెపోటుతో బీటెక్ విద్యార్థి మృతి చెందిన ఘటన హైదరాబాద్‌లో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన పోషన్న, నరసవ్వ దంపతుల కుమారుడు మనోహర్ (24) రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఓ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. రెండు రోజుల క్రితం జ్వరం రావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం గుండెపోటుతో మనోహర్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పోషన్న నరసవ్వ దంపతులకు పిల్లలు లేకపోవడంతో మనోహర్‌ను దత్తత తీసుకున్నారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుతూ చదివిస్తున్నారు. ఈ నేపథ్యంలో మనోహర్ హఠాన్మరణంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.

# ఎల్‌నినోపై చర్చకు ఎందుకు రాలేదు

## అసెంబ్లీకి వస్తే నిజాలు తెలుస్తాయని భయం

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి,**

ఎల్‌నినోపై అసెంబ్లీలో చర్చకు వస్తే వైకాపా ఐదేళ్ల పాలనలోని వాస్తవాలు బయటపడతాయనే జగన్ సభకు రాకుండా ప్రెస్‌మీట్‌లు పెడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. చంద్రబాబు ముందుచూపుతో జలాశయాల్లో నీటిని నిల్వ చేయడం వల్లే ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొంటు న్నామన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. గతంలో పట్టిసీమను విమర్శించిన జగన్.. ఇప్పుడు దాని ప్రయోజనాలను చూడాలన్నారు. రాయలసీమకు జగన్ ద్రోహం చేశారని, 102 టెండర్లు రద్దు చేశారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. బీసీలు బాగుపడటం ఆయనకు ఇష్టం లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల కోతపై గతంలో పట్టించుకోని వ్యక్తికి ఇప్పుడు మాట్లాడే నైతిక అర్హత లేదని మండిపడ్డారు. మద్యం రవాణా కుంభకోణంలో వైకాపా నేత కారుమూరి నాగేశ్వరరావు అడ్డంగా దొరికితే.. రాజకీయ ప్రయోజనాల కోసం బీసీ కార్డును వాడుతున్నారని ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీలో పాపం చేసిన వారెవ్వరూ శిక్షల నుంచి తప్పించుకోలేరని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ మెప్పు కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ దోపిడీ, ధన దాహానికి ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ విధ్వంసానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టిసీమ పంపులు కాటాకు వేయాలని నాడు జగన్ మాట్లాడ లేదా? అని ప్రశ్నించారు. అదే పట్టిసీమ ప్రాజెక్టు ఎల్ నినో పరిస్థితుల్లో ఆదుకుంటోందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు ముందు చూపు కారణంగా జలాశయాల్లో నీటిని నిల్వ చేయటం వల్ల క్లిష్ట పరిస్థితుల్ని సైతం ఎదుర్కోగలుగుతున్నామని చెప్పారు. జలవనరులపై జగన్ రెడ్డివి అవగాహన లేమి మాటలని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. రాయలసీమకు ద్రోహం చేసి ఇప్పుడు కపట ప్రేమ నటిస్తున్నారంటూ జగన్ రెడ్డి తీరును ఎండగట్టారు. తన రాజకీయ స్వార్ధం కోసం 102 టెండర్లను రాయలసీమలో జగన్ రెడ్డి రద్దు చేశాడని మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. జగన్ నిర్లక్ష్యం కారణంగానే పోలవరం నిర్మాణ ఖర్చు పెరిగిందని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని తట్టుకో లేకే జగన్ వరుస ప్రెస్ మీట్లు పెడుతున్నాడని తెలిపారు. బీసీలు బాగు పడటం నచ్చని జగన్‌కు వారి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. సొంత కేసులకు కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించిన జగన్ బీసీ రిజర్వేషన్ల కోతను మాత్రం పట్టించుకోలేదన్నారు.

# ప్రపంచంలో సందర్శించాల్సిన 25 అత్యుత్తమ ప్రదేశాలు ఇవే!

పర్యటనలే మనిషిని పరిపూర్ణుడిని చేస్తాయి. 'ఓ ఏడాది గడిచిపోయే సరికి ఇంతకుముందు చూడని ప్రదేశానికి వెళ్లిరావాలి' అంటారు బౌద్ధ గురువు దలైలామా. ఇంటినుంచి అడుగు బయట పెట్టకపోతే మాత్రం ఉన్నచోటనే ఉండిపోతాం. అదే కొత్త ప్రదేశాలను చుట్టేసి వస్తే కొత్త అనుభూతులు, సరికొత్త అనుభవాలు పోగేసుకుంటాం. మనసు విశాలమవుతుంది. ఇలాంటి దర్శనీయ స్థలాలు ప్రపంచంలో చాలానే ఉంటాయి. వాటిలోంచి ఈ ఏడాది సందర్శించాల్సిన 25 అత్యుత్తమ ప్రదేశాలను సిఫారసు చేస్తున్నారు పర్యాటక నిపుణులు. మనం ఎంచుకునే చోటును బట్టి, మన జీవనశైలిని బట్టి వ్యయాలు మారుతూ ఉంటాయి. శ్రీలంక రాజధాని కొలంబో సమీపంలోని సముద్రతీర నగరం నెగొంబో. బండారనాయకే అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లోనే ఉంటుంది. సముద్రపు కయ్య (లగూన్)ను అనుసరించుకుని ఉన్న నెగొంబో శ్రీలంకలో పురాతనమైన చేపల పరిశ్రమకు నెలవైన నగరం. ఇక్కడి బీచ్ ప్రశాంతంగా ఉంటుంది.

సముద్రం మీద మత్స్యకారులు చేపల్ని వేటాడే దృశ్యాలు కట్టిపడేస్తాయి. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో సముద్రంలో మునిగిపోయిన బ్రిటిష్ సరుకు రవాణా విమానాన్ని చూడటానికి డైవింగ్ సదుపాయం ఉంటుంది. తీర ప్రాంతంలో మడ అడవులు ప్రత్యేక ఆకర్షణ. వీటిని చూడటానికి పడవ సదుపాయం ఉంది. అలా వెళ్తూ వెళ్తూ నీటి ఉడుములు, వలస పక్షులను చూసి పరవశించిపోవచ్చు. ఇక్కడికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మున్నేశ్వరం దేవాలయం, స్థానికంగా ఉండే చేపల మార్కెట్ కూడా దర్శనీయమే. ఇక్కడి పెద్దపెద్ద హోటళ్లు విండ్ సర్ఫింగ్, సెయిలింగ్, స్కీయింగ్ సదుపాయాలు కూడా కల్పిస్తుండటం విశేషం.

## కోహ్ కేర్, కాంబోడియా

కాంబోడియా దేశంలోని పవిత్ర నగరం. నాలుగున్నర చదరపు మైళ్ల విస్తీర్ణంలో నెలకొన్న దేవాలయాల సముదాయమే కోహ్ కేర్. ప్రసాత్ థామ్ అనే ఏడంతస్తుల పిరమిడ్ ఇక్కడి ప్రసిద్ధ నిర్మాణం. రకరకాల శిల్పాలు, రాతి చెక్కడాలు, కొలనులు, పురాతన నిర్మాణాలతో పెనవేసుకుని భారీగా పెరిగిపోయిన చెట్లు ప్రధాన ఆకర్షణ. దగ్గరి విమానాశ్రయం సియెమ్ రీప్.

## ముస్తాంగ్, నేపాల్

నేపాల్ హిమాలయ దేశంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి ముస్తాంగ్ ప్రాంతం చూపు తిప్పుకోనివ్వని అన్నపూర్ణ, ధవళగిరి హిమగిరులు, పర్వతాల మధ్య మలుపులు తిరుగుతూ లోయల్లో హొయలొలికే నదులు, మంచుకొండల నుంచి నెమ్మదిగా జాలువారుతున్న హిమనదాలు, ఎత్తుపల్లాలతో కూడుకున్న లోయలు, జడలబర్రెలు, గొర్రెలతో ముస్తాంగ్ ప్రాంతం చూడముచ్చటగా ఉంటుంది. మనదేశానికి పొరుగునే ఉండే నేపాల్‌లో పర్యటన సులభమే.

## అల్మాటీ, కజక్‌స్తాన్

మధ్య ఆసియా దేశం కజక్‌స్తాన్‌లో అతిపెద్ద నగరం. పురాతనమైన సిల్క్‌రోడ్‌లో వెలసిన అల్మాటీ కజక్‌స్తాన్‌లో అత్యంత అందమైన నగరం. ట్రాన్స్ ఇలి ఆల్టాయ్ పర్వతాల నేపథ్యంతో ఉండే అల్మాటీ మంచి ప్రణాళికతో, దారికి రెండువైపులా చెట్లతో కూడిన రోడ్లు, లెక్కలేనన్ని పార్కులు, తోటలతో సందర్శకులకు మధురానుభూతులను అందిస్తుంది. ఇక్కడి అసెన్షన్ కేథడ్రెల్ ప్రపంచంలోనే రెండో అత్యంత ఎత్తయిన కొయ్య కట్టడం. దీన్ని 1907లో నిర్మించారు.

## డొమినికా

కరీబియన్ దీవుల్లో కొలువైన 750 చదరపు కిలోమీటర్ల దేశం డొమినికా. అగ్నిపర్వతాలు, ఉష్ణమండల వర్షారణ్యాలు, అంతెత్తునుంచి జాలువారే జలపాతాలు ఇక్కడి ఆకర్షణ. అందుకే దీన్ని 'ప్రకృతి ద్వీపం' (నేచర్ ఐలాండ్) అని పిలుచుకుంటారు. దట్టమైన అడవులు, అందమైన రోజో లోయ, దాదాపు 200 అడుగుల వెడల్పుతో.. పొగలుకక్కుతూ మరిగే నీటి సరస్సు సందర్శనీయ స్థలాలు.

## మసా అండ్ కరారా, ఇటలీ

కళా ప్రేమికులకు స్వర్గధామం ఇటలీలోని మసా అండ్ కరారా ప్రావిన్స్. మన హిమాలయాలను తలపించే అపువన్ ఆల్ప్స్ పర్వతాలు ఇక్కడ ప్రధాన ఆకర్షణ. ప్రపంచ ప్రసిద్ధ పాలరాతి గనులు ఇక్కడే ఉన్నాయి. మైఖేలాంజిలో రూపొందించిన సుప్రసిద్ధ శిల్పం డేవిడ్ ఇక్కడి పాలరాతితో తీర్చిదిద్దిందే. రోడ్డు వారగా శిల్పుల ఉలి సవ్వళ్లు వినిపించడం మసా అండ్ కరారా విలక్షణత. ఆల్ప్స్ పర్వతాలకు తోడు మధ్యధరా సముద్రతీర బీచ్‌లు, భారీతనం ఉట్టిపడే క్రైస్తవ కేథడ్రెల్‌లు, మధ్యయుగాల ఐరోపా చరిత్రను గుర్తుకుతెచ్చే కోటలకు మసా అండ్ కరారా పెట్టింది పేరు.

## లద్దాక్, భారత్

హిమాచల్‌ప్రదేశ్‌లోని రోహ్‌తాంగ్ కనుమ మీదుగా అటల్ టన్నెల్ గుండా సాగిపోతే కేంద్రపాలిత ప్రాంతం లద్దాక్ చేరుకుంటాం. ఆకాశాన్ని అందుకునే హిమాలయాలు, పాతాళాన్ని తాకే పర్వత లోయలు, సింధు, ష్యోక్ నదుల ఒయ్యారపు మలుపులు, బౌద్ధ మఠాలు, జడలబర్రెలు, కొండగొర్రెలు, నల్లమెడ కొంగలు, స్వచ్ఛమైన సరస్సులు లద్దాక్ ఆకర్షణలు. ఇక్కడి పెద్ద పట్టణమైన లేహ్‌లో మార్కెట్లు, మ్యూజియంలు, తొమ్మిది అంతస్తుల రాజభవనం చూడదగిన ప్రదేశాలు.





## బ్రెసీలియా, బ్రెజిల్

దక్షిణ అమెరికా ఖండంలో పెద్దదేశం బ్రెజిల్ రాజధాని నగరం బ్రెసీలియా. ప్రణాళికా బద్ధంగా నిర్మించిన ఈ నగరం అధునాతనమైన తెల్లటి భవంతులకు తార్కాణం. బ్రెజిల్ దేశపు అధ్యక్షుడి నివాసం పలాసియో ద అల్వొరడా కొత్త రూపాన్ని సంతరించుకుని ఈ ఏడాది మళ్లీ ప్రారంభం కానుంది. ఆధునిక నగర ప్రణాళికకు నమూనాగా నిలిచే బ్రెసీలియా నగరానికి యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలాల జాబితాలో చోటు దక్కింది.

## యమగూచి, జపాన్

స్వచ్ఛమైన ఉద్యానవనాలు, ఐదు అంతస్తుల రూరికోజీ ఆలయ పగోడాకు ప్రసిద్ధి చెందిన నగరం యమగూచి. వందల ఏండ్ల చరిత్ర కలిగిన బౌద్ధ మందిరం రూరికోజి పగోడాను జపాన్ జాతీయ సంపదల్లో ఒకటిగా పరిగణిస్తారు. ఇక నగరంలోని మలుపులు మలుపుల వీధులు యుద్ధ వ్యూహాన్ని అనుభూతికి తెస్తాయి.

## న్యూజిలాండ్

దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఆస్ట్రేలియాకు దగ్గరగా ఉన్న దేశం న్యూజిలాండ్. ఉత్తర, దక్షిణ న్యూజిలాండ్ ప్రధాన దీవులు కాగా,



చిన్నచిన్న దీవులు అనేకం ఉన్నాయి. క్రియాశీల అగ్నిపర్వతాలు, చూపు తిప్పుకోనివ్వని గుహలు, హిమనదాలతో ఏర్పడిన లోతైన సరస్సులు, అందమైన లోయలు, పొడవైన బీచ్‌లు, మంచుతో కప్పి ఉండే ఎత్తయిన పర్వతాలకు నిలయం ఈ దేశం. కివీ పక్షులు మరో ఆకర్షణ. న్యూజిలాండ్‌ను రోడ్డు ద్వారా వెళ్తూ చూడాలని పర్యాటకులు కోరుకుంటారు. కానీ రైలులో చుట్టేయడం గొప్ప అనుభూతిని ఇస్తుంది. ఇలా న్యూజిలాండ్‌ను తిరగడానికి 17 రోజులు పడుతుంది.

మావుయీ, అమెరికా

అమెరికాకు చెందిన హవాయీ దీవుల్లో భాగమే ఈ మావుయీ ద్వీపం. పసిఫిక్ మహాసముద్రం ఓ వైపు.. కాలుష్యం జాడలు లేని స్వచ్ఛమైన బీచ్‌లు, కొబ్బరిచెట్లు, ఎత్తయిన పర్వతాలతో కూడిన 700 చదరపు కిలోమీటర్ల ద్వీపం ఇది. హాలియాకలా నేషనల్ పార్క్ ప్రత్యేక ఆకర్షణ. ఇక కామావుల్ స్టేట్ బీచ్‌లో ముఖానికి స్నార్కెల్ పెట్టుకొని సముద్ర గర్భాన్ని చూస్తూ ఈదులాడొచ్చు. బీచ్‌లో సేదదీరుతూ సముద్ర తాబేళ్లను చూస్తూ అవ్యక్తమైన ఆనందానుభూతికి లోనుకావొచ్చు.

## మోనార్క్ బటర్‌ఫ్లై బయోస్ఫియర్ రిజర్వ్, మెక్సికో

ఉత్తర అమెరికా దేశం మెక్సికోలో సుమారు 1,40,000 ఎకరాల్లో విస్తరించిన అటవీ ప్రాంతం.. మోనార్క్ బటర్‌ఫ్లై బయోస్ఫియర్ రిజర్వ్. శిశిరం వచ్చిందంటే సరి.. బహుదూరాల నుంచి వలసవచ్చిన కోట్లాది మోనార్క్ జాతి సీతాకోకచిలుకలు ఈ పార్కులో సందడిచేస్తాయి. ఈ వలస కాలంలోనే సీతాకోకచిలుకలు నాలుగు తరాలు పుట్టి మరణిస్తాయట. యునెస్కో వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన ఈ బయోస్ఫియర్ రిజర్వ్ మెక్సికో నగరానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.

## తెస్సాలోనికి, గ్రీస్

గ్రీస్ దేశంలో ఏజియన్ సముద్ర తీరంలో ఉన్న ఈ నగరం పర్యాటక ప్రియులు అత్యధికంగా తరలివచ్చే ప్రదేశాల్లో ఒకటిగా ప్రసిద్ధిచెందింది. క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దంలో 'గ్రీకువీరుడు' అలెగ్జాండర్ ద గ్రేట్ సోదరి తెస్సాలోనికె పేరుమీదుగా ఆమె భర్త కసాండర్ ఆఫ్ మాసిడోన్ స్థాపించాడు. ప్రాచీన గ్రీకుల కాలపు కట్టడాలు, బైజాంటైన్ సామ్రాజ్యం మొజాయిక్ చిత్రాలు, ఒట్టోమాన్ తురుష్కుల కాలపు కట్టడాలతో ప్రాచీన, మధ్యయుగ, ఆధునిక లక్షణాలతో అలరారుతున్న నగరం తెస్సాలోనికి.

## సింగపూర్

ఆసియా ఖండానికి చెందిన నగర దేశం సింగపూర్ నిజంగానే పర్యాటకుల స్వర్గధామం. హిందూ మహాసముద్రం, పసిఫిక్ మహాసముద్రాలను కలిపే మలక్కా జలసంధి ప్రాంతంలో భూమధ్య రేఖ సమీపంలో నెలకొన్న సింగపూర్‌లో %ూ% మెరీనా బే బీచ్ ఇసుకతిన్నెలు, కళ్లు చెదరగొట్టే ఉద్యానవనాలు, కోలాహలంగా ఉండే ఆర్చర్డ్ రోడ్, మండాయ్ అభయారణ్యంలోని పక్షుల పార్కు, పులావు సెంటోసా ద్వీపాలు, సింగపూర్ నేషనల్ మ్యూజియం, ప్రపంచంలోనే అత్యంత అరుదైన మాంగ్రూవ్ అడవులకు నిలయమైన సుంగేయి బులోహ్ వెట్‌లాండ్ అభయారణ్యం ప్రధాన సందర్శన స్థలాలు.

## జెనీవా, స్విట్జర్లాండ్

ప్రకృతి అందాల దేశం స్విట్జర్లాండ్‌లో రెండో పెద్ద నగరం జెనీవా. అనేక అంతర్జాతీయ సంస్థలు ఈ నగరం కేంద్రంగా పనిచేస్తున్నాయి. చాక్లెట్లు, గడియారాలకు జెనీవా ప్రసిద్ధి. ఇక్కడ జెట్ డిఈఎయూ ఫౌంటెయిన్, పూల గడియారం ఎల్‌హార్లోగ్ ఫ్లూరీ, సెయింట్ పియర్ కేథడ్రెల్, ప్లేస్ డ్యు బోర్గ్‌డిఫోర్ తదితర ప్రదేశాలు దర్శనీయాలు. ఇక్కడికి 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న సీఈఆర్‌ఎన్ పరిశోధన కేంద్రం ప్రధాన ఆకర్షణ.

## పారిస్, ఫ్రాన్స్

ఫ్రాన్స్ రాజధాని నగరం పారిస్ ఫ్యాషన్‌కు, ఈఫిల్ టవర్‌కు పేరుగాంచింది. 2024 ఒలింపిక్స్, పారాలింపిక్ ఆటలపోటీలకు ఈ నగరం ఆతిథ్యం ఇస్తున్నది. ఈఫిల్ టవర్‌తోపాటు నోటర్ డామ్ కేథడ్రెల్, లోవర్ మ్యూజియం, ఢిల్లీలోని ఇండియా గేట్‌ను పోలినఆర్క్ ఆఫ్ ట్రయంఫ్, వర్సెయిల్స్ రాజభవనం, డిస్నీలాండ్ చూడదగ్గ స్థలాలు. సీన్ నదిపై నౌకా విహారం అదనపు ఆకర్షణ.

## బ్రూనీ ఐలాండ్, ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియా టాస్మేనియా రాష్ట్రంలో పసిఫిక్ మహాసముద్రంలో నెలవైన ద్వీపం బ్రూనీ ఐలాండ్. ఉత్తర, దక్షిణ బ్రూనీ భూభాగాలను కలిపే ఇరుకైన భూసంధి ఇక్కడి ప్రధాన ఆకర్షణ. కుడిఎడమలుగా విస్తరించిన సముద్రం మధ్య రోడ్డు ప్రయాణం ఓ వర్ణించలేని అనుభూతి. ఈ ద్వీపాన్ని మొదటగా 1642లో నెదర్లాండ్స్ నావికుడు ఏబెల్ టాస్మాన్ గుర్తించాడు. గార్డెన్ సీడ్ బ్యాంక్‌లో విత్తనాలు సేకరించవచ్చు. దీనికోసం టాస్మేనియన్ వాకింగ్ కంపెనీ, రాయల్ టాస్మేనియన్ బొటానికల్ గార్డెన్ ఉమ్మడిగా వృక్షశాస్త్ర విజ్ఞానం పెంచుకునేందుకు మూడు రోజుల ట్రెకింగ్ సదుపాయం కల్పించాయి.

## లేక్ టోబా, ఇండోనేషియా

ఇండోనేషియా దేశం సుమత్రాలో 1,707 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించిన అగ్నిపర్వత సరస్సు లేక్ టోబా. సరస్సు మధ్యలో



పులావు సామోసిర్ ద్వీపం ఉంటుంది. సుమారు 70,000 సంవత్సరాల కింద అగ్నిపర్వత విస్ఫోటనం వల్ల ఈ సరస్సు ఏర్పడింది. పులావు సామోసిర్ బతక్ తెగ ఆదివాసుల సాంస్కృతిక కేంద్రం. కొన్ని రోజులపాటు అడవిలో అలా ప్రశాంతంగా తిరిగి రావాలనుకునే వారికి గొప్ప పర్యాటక ప్రదేశం లేక్ టోబా. అయితే, సరస్సులో నీటి నాణ్యత ఒక్కో దగ్గర ఒకోలా ఉంటుంది. స్థానికులను అడిగి అనువైన చోట మాత్రమే లోపలికి అడుగుపెట్టాలి. ఈ సరస్సులోని నీరు అసహన్ నది గుండా మలక్కా జలసంధిలో కలిసిపోతుంది.

## సావో నేషనల్ పార్క్, కెన్యా

ఆఫ్రికా ఖండ దేశం కెన్యాలో 22,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించిన అభయారణ్యం సావో నేషనల్ పార్క్. ప్రపంచంలో అతిపెద్ద జాతీయ ఉద్యానవనాల్లో ఇది ఒకటి. ఆఫ్రికా ఏనుగులు, సింహాలు, వివిధ రకాల కోతులు, అడవి దున్నలు, ఖడ్గమృగాలు, నీటి ఏనుగులు, హార్టెబీస్ట్ అనే జింకలు, జిరాఫీలు, జీబ్రాలు, వందలాది పక్షిజాతులతో సావో నేషనల్ పార్క్ సందర్శకులకు కనువిందు చేస్తుంది.

## పాసాడెనా, అమెరికా

కాలిఫోర్నియా రాష్ట్రంలో లాస్ ఏంజెల్స్ కౌంటీలో కొలువైన నగరం పాసాడెనా. సెయింట్ గాబ్రియెల్ పర్వతాల నేపథ్యంతో ఈ నగరం చూడముచ్చటగా ఉంటుంది. దీన్ని 1874లో థామస్ బి. ఇలియట్ స్థాపించాడు. పాసాడెనా అంటే 'లోయకు కిరీటం' అని అర్థం. చుట్టుపక్కల ఉన్న జలపాతాలు, ఏంజెలిస్ నేషనల్ పార్కు పాసాడెనాకు ప్రత్యేక ఆకర్షణలు.

## బాజ్ ఎన్‌వావ్‌జో ఇటా కుక్వేని, అమెరికా

అరిజోనా రాష్ట్రంలో భౌగోళిక అద్భుతం గ్రాండ్ కాన్యాన్ పరిసరాల్లో నెలకొంది. దీన్ని గత ఏడాది ఆగస్టులో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జాతీయ స్మారకంగా ప్రకటించారు. తొమ్మిది లక్షల ఎకరాల్లో విస్తరించిన బాజ్ ఎన్‌వావ్‌జో పీఠభూములు, కాన్యాన్లు, ఇతర భౌగోళిక అద్భుతాలతో వావ్ అనిపిస్తుంది. 3,000 వరకు సాంస్కృతిక, చారిత్రక ప్రాధాన్యం ఉన్న స్థలాలు దీని సొంతం. ఆధ్యాత్మికంగానూ ప్రాధాన్యం కలిగిందే. సిందూరపు రంగు పర్వత భాగాలు, ఇతర వన్యప్రాణులు కనువిందు చేస్తాయి.

## వాలెన్షియా, స్పెయిన్

స్పెయిన్‌లో మధ్యధరా సముద్ర తీరంలో నెలకొన్న నగరం. 2,100 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన నగరం వాలెన్షియా. ద సిటీ ఆఫ్ హండ్రెడ్ బెల్ టవర్స్ అని ఈ నగరానికి మారుపేరు. ఈ స్తంభాలలో మిగులెటె టవర్, టవర్ ఆఫ్ సాంటా కాటలినా ప్రసిద్ధిచెందినవి. నగరం మధ్యలో ఉన్న లా సియో కేథడ్రెల్ కూడా సందర్శనీయ స్థలమే. మధ్యయుగాలకు చెందిన వాలెన్షియా రాజుల కట్టడాలు ఆశ్చర్యపరుస్తాయి. ఎన్నో ఉద్యానవనాలు, ఆర్ట్ మ్యూజియంలు, సిరామిక్స్‌కు వాలెన్షియా పెట్టిందిపేరు. కన్ను ఆకారంలో ఉండే ఎల్‌హెమిస్‌ఫెరిక్, నీళ్లలో ఉండే ఎల్‌ఓషనోగ్రఫిక్ సిటీ కూడా చూడదగినవే. నడుస్తూనే వాలెన్షియాను చుట్టేయవచ్చు.

## సాలార్ డి ఉయుని, బొలీవియా

దక్షిణ అమెరికా దేశమైన బొలీవియాలో ఆండీస్ పర్వతాల్లో 12,000 అడుగుల ఎత్తులో నెలకొన్న ఉప్పు నీటి సరస్సు సాలార్ డి ఉయుని. ఆల్టిట్యూడ్ సిక్‌నెస్‌కు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్న సాలార్ డి ఉయునికి ప్రయాణించడం సాహసమే. పురాతన సరస్సులు ఎండిపోవడంతో కేవలం లవణాలు మాత్రమే మిగిలిపోయిన నేల ఇది. 10,000 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన తెల్లటి ఉప్పునేల మీద సర్‌సర్‌మని మన అడుగుల సవ్వడి తప్ప మరే శబ్దం వినిపించదు.

## ఔరికా లోయ, మొరాకో

మధ్యధరా, అట్లాంటిక్ మహాసముద్రాల్ని ఆనుకుని ఉన్న మొరాకో దేశంలో అట్లాస్ పర్వతాలు ఉన్నాయి. వీటిలోభాగమే ఔరికా లోయ. ఎత్తయిన అట్లాస్ పర్వతాల మధ్య మలుపులు తిరిగే ఔరికా నది వల్లే ఈ ప్రాంతానికి ఈ పేరు. సెట్టి %–% ఫత్మా అనే గ్రామం దగ్గర్లో.. ఏడు జలపాతాల కలయికగా ఔరికా జలపాతాలు ఉంటాయి. సంప్రదాయ అమాజిగ్ ఇండ్లు కూడా సందర్శనీయ స్థలాలే.

## క్రేటర్స్ ఆఫ్ మూన్, అమెరికా

అమెరికాలోని ఇడాహో రాష్ట్రంలో అగ్నిపర్వత పేలుళ్లు, లావా ప్రవాహం వల్ల ప్రత్యేకతను సంతరించుకున్న ప్రాంతం. దాదాపు నాలుగు లక్షల ఎకరాల్లో విస్తరించిన క్రేటర్స్ ఆఫ్ మూన్‌ను అమెరికా ప్రభుత్వం 1924లో జాతీయ ప్రాధాన్యంగల ప్రాంతంగా ప్రకటించింది. అగ్నిపర్వత పేలుళ్ల వల్ల ఏర్పడిన ఎగుడు దిగుళ్లతో ఈ ప్రాంతం అచ్చంగా చందమామ ఉపరితలాన్ని గుర్తుకుతెస్తుంది. అందుకే 'క్రేటర్స్ ఆఫ్ మూన్' అని పేరుపెట్టారు. లావా ప్రవాహం గడ్డకట్టి ఉంటుంది కాబట్టి, ఇక్కడ వృక్షాలు అంతగా కనిపించవు. వర్షపాతం కూడా తక్కువే. అయినా, లావాతో గట్టిపడిన పగుళ్లలో నీళ్లు నిల్వ ఉంటాయి. స్నేక్ నది ఈ ప్రాంతం గుండా ప్రవహిస్తుంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# పింఛన్ల విడుదలలో జాప్యం ఆపాలి

## సచివాలయం, గాంధీభవన్ ముట్టడిస్తాం

## దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ హెచ్చరిక

**అక్షర కలం సిద్ధిపేట, ఆగస్టు 26:**

తెలంగాణ రాష్ట్రంలోని చేయూత పింఛన్దారులు, కొత్తగా అర్హత పొందిన పింఛన్దారులకు పింఛన్లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం డిమాండ్ చేసింది. పింఛన్ల విడుదలపై ప్రభుత్వం పలుమార్లు ప్రకటనలు చేసినప్పటికీ అమలులో జాప్యం జరుగుతోందని సంఘం అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ 2న పింఛన్లు విడుదల చేస్తామని, అనంతరం ఆగస్టు 15, 16 తేదీల్లో కొత్త పింఛన్లు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటికీ స్పష్టత లేకపోవడం పింఛన్దారులను అయోమయానికి గురిచేస్తోందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఉన్న పింఛన్దారుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పింఛన్లను ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని అశోక్ కోరారు. ప్రజలకు పదేపదే తేదీలు ప్రకటించి అమలు చేయకపోవడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రాష్ట్రంలోని 33 జిల్లాల పింఛన్దారులను సమీకరించి సచివాలయంతో పాటు గాంధీభవన్ ముట్టడికి సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు గొడుగు స్వరూప, ఉపాధ్యక్షులు కీర్తి సురేష్, ప్రధాన కార్యదర్శి ఆళ్లకుంట రాజు తదితరులు పాల్గొన్నారు.



# గొల్లపల్లిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పర్యటన



**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

కొండాపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామం లో బుధవారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు బల్జగూడెం నాగేష్ కుమార్తె ఇటీవల వివాహం చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, ప్రేమానందం, ప్రభాకర్ రెడ్డి, బాల గౌడ్, రామప్ప, మానేయ్య, సతీష్, రవి, బుచ్చయ్య యాదవ్, మామిళ్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ ఫోన్ సైబర్ సెక్యూరిటీపై పరిశోధనకు పీహెచ్.డీ.

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ లోని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి కోక విజయ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'స్మార్ట్ ఫోన్లలో ఇన్ స్టాలేషన్ అనంతర సైబర్ దాడులను గుర్తించి, వాటి ప్రభావాన్ని తగ్గించే అనుకూల వ్యవస్థ'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. కిరీట్ ముప్పవరం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, అప్లికేషన్ ఇన్ స్టాలేషన్ తరువాత తలెత్తే కొత్త ముప్పుల నుంచి ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ భద్రతను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తుందని తెలియజేశారు. ఈ పరిశోధన, నకిలీ అప్లికేషన్లు, మ్యాన్-ఇన్-ది-డిస్క్ దాడులు, రీప్యాకేజింగ్, ప్రివిలేజ్ ఎస్కలేషన్, యూఐ స్పూఫింగ్ వంటి ముప్పులను నిజ సమయంలో గుర్తించడానికి, ప్రవర్తనా పర్యవేక్షణ, మెషిల్ లెర్నింగ్, రిస్క్-ఆధారిత ప్రతిస్పందన యంత్రాంగాలను మిళితం చేసే ఒక అనుకూల భద్రతా ఫ్రేమ్ వర్కును అభివృద్ధి చేసిందన్నారు. ప్రతిపాదిత పద్ధతులు నకిలీ-యాప్ గుర్తింపులో 95.83 శాతం ఖచ్చితత్వాన్ని, వీఆఈణ దాడి గుర్తింపులో 97.33 శాతం ఖచ్చితత్వాన్ని సాధించగా, డైనమిక్ సెక్యూరిటీ అసెస్ మెంట్ ఫ్రేమ్ వర్కు 94.7 శాతం గుర్తింపు ఖచ్చితత్వాన్ని నమోదు చేసి, ఇన్ స్టాలేషన్ తరువాత జరిగే విజయవంతమైన దాడులను గణనీయంగా తగ్గించినట్టు వివరించారు. ఈ పరిశోధనను బెంచ్ మార్క్ డేటాసెట్లను ఉపయోగించి ధృవీకరించారని, ఇది కనిష్ట వనరుల వినియోగంతో మెరుగైన దాడి నివారణను ప్రదర్శించి, వనరుల కొరత ఉన్న స్మార్ట్ ఫోన్లలో ఆచరణాత్మక వినియోగానికి దాని సామర్థ్యాన్ని ప్రస్ఫుటీకరిస్తోందన్నారు. డాక్టర్ విజయ్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 26:**

నంగునూర్ మండల కేంద్రం లోని మృతుల కుటుంబాలను నంగునూర్ ఏఎంసి చైర్మన్ దేవులపల్లి యాదగిరి పరామర్శించారు. ఇటీవల గుండె పోటుతో మరణించిన భోజనకారి నాగరాజు,దండు నర్సిములు బ్రెన్ స్ట్రోక్ తో మరణించిన అరసం సత్తయ్య అలాగే నిద్రలోనే చనిపోయిన రాగిరు నరేందర్,కుటుంబంలను బుధవారం రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున అండగా ఉంటామని తెలిపారు. చైర్మన్ వెంట నాయకులు, నాగరాజుపల్లి మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య,గౌరబోయిన సంపత్ కుమార్, రాగుల కనకయ్య,ఐలేని యాదగిరి గౌడ్,కందికట్ల రాజు,దేవులపల్లి ప్రసాద్, ఎండీ అజాజోద్దీన్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజాపాలన చూసి బిఆరెస్ కు మింగుడు పడటం లేదు

## దమ్ముంటే బిఆరెస్ నాయకులు సిద్ధంగా ఉండాలి

## సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్

**అక్షర కలం సిద్ధిపేట ఆగష్టు 26:**

10 సంవత్సరాలు తెలంగాణ ప్రజలు నమ్మి కెసిఆర్ కు అధికారం ఇస్తే కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కోట్లు రూపాయలు దండుకొని కమీషన్ ల రాబందుడిలాగా కెసిఆర్ మారారు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కెసిఆర్ కు కమీషన్ ల మీద ఉన్న ధ్యాస తెలంగాణ ప్రజల సంక్షేమం మీద సోయి లేకుండా పోయింది అని అన్నారు. 10 సంవత్సరాలలో నీళ్ల విషయంలో ఆంధ్ర నాయకులతో కుమ్మక్కై మీరు చేసిన తప్పుకు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేయడం సరికాదు



అని అన్నారు. అధికారం పోయింది అని బిఆరెస్ నాయకులు మతిభ్రమించిమాట్లాడుతున్నారని రైతుల పక్షాన నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శిస్తే బిఆరెస్ నాయకులకు పుట్టగతులు ఉండవు అని అన్నారు. 10 సంవత్సరాలలో బిఆరెస్ నాయకులు చేయలేని పనులు 3 సంవత్సరాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న పనులు అభివృద్ధి సంక్షేమ ప్రజాపాలన చూసి బిఆరెస్ కు మింగుడు పడటం లేదు అని అన్నారు. రాష్ట్ర ప్రజలు 10 సంవత్సరాలు అధికారం ఇస్తే అన్ని వర్గాల ప్రజల జీవితాలను కెసిఆర్ నాశనం చేశారు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి కోసం విదేశాలకు పోతే బిఆరెస్ నాయకులు రాద్ధాంతం చేయడం సిగ్గుచేటు అని అన్నారు. గతంలో కెసిఆర్ కెటిఆర్ హరీష్ రావు టైంపాస్ ఎంజాయ్ మెంట్ కోసం విదేశీ పర్యటనకు వెళ్ళారా అని అన్నారు. తెలంగాణ రైతులకి రుణమాఫీ చేసి రైతుల పక్షాన నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శిస్తే కబర్దార్ అని హెచ్చరించారు. విద్య డెవలప్ మెంట్ కోసం కృషి చేస్తుంటే బిఆరెస్ నాయకులు అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సిద్ధిపేట అభివృద్ధి చేశామని చెప్పి మళ్లీ అభివృద్ధి కాలేదు చిన్నచూపు చూస్తున్నారు అంటూ అబద్ధాలు మాట్లాడటం మీకే చెల్లింది అని అన్నారు. సిద్ధిపేట అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నిధులపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్చకు మేము సిద్ధం అని సవాల్ విసిరారు. సిద్ధిపేట అభివృద్ధిపై శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు సిద్ధిపేట నియోజవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ తో కలిసి వస్తాం అని దమ్ముంటే బిఆరెస్ నాయకులు సిద్ధంగా ఉండాలి అని అన్నారు. మరోసారి ఇలాంటి విమర్శలు చేసినా ఎన్ని అబద్ధాలు ఆడినా ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్యాదారి మధు మైనార్టీ జిల్లా అధ్యక్షుడు రైసోద్దీన్ గయాజుద్దీన్ నజ్జు బాబా తదితరులు పాల్గొన్నారు

# కోటిమంది కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## అల్లీపూర్ లో మహిళ భవనానికి భూమిపూజ

## ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 26:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యం లో కోటి మంది మహిళాలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పెట్టుకుందనీ మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా చిన్నకోడూరు మండల పరిధిలోనీ అల్లీపూర్ గ్రామంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనం



పల్లీ హన్మంత రావ్ సహకారం తో మంజూరైనా మహిళా భవనానీకి ఈ రోజు గ్రామ సర్పంచ్ కుంబాల మణెమ్మ తో కలిసి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేసారన్నారు. అంతే కాకుండా మహిళాలకు ఉచిత బస్సు సౌకర్యం మరియు మండల సమాఖ్యకు ఒక బస్సు ను కేటాయించి అది సంస్థ కు అద్దెకు ఇచ్చుకొని ప్రతి నెల మహిళా సమాఖ్య అకౌంట్ లో డబ్బులు జామ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది అన్నారు. అధికారం లోకి వచ్చిన మొదటి సంవత్సరం లోనే మన చిన్నకోడూరు మండలంలో వున్నా అన్ని మహిళా సంఘాలకు సుమారు 2కోట్ల 50 లక్షల వడ్డీ లేని రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డిది అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ డి ఈ చారి, ఏ ఈ తిరుపతి రెడ్డి,ఉప సర్పంచ్ కోలన్ పాక శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య పల్లీ ఉప సర్పంచ్ మీసం మౌనిక రాజు యాదవ్,ఆత్మ కమిటీ చైర్మన్ ఉడుతా ప్రశాంత్, నాయకులు మహంకాళి యాదగిరి, ఉడుతా జయంత్, కోర్రి శంకర్, కోడెల నాగరాజు,కాల్వ జగన్, ఉడుతా నరేష్ వార్డ్ మెంబెర్స్ దార శోభ,జిల రాకేష్, సిఏ లు చెలిమల రాణి, అర్చన, వి వో లీడర్స్, గ్రామస్తులు. మొట్ల బాబు, కవ్వం దేవి రెడ్డి,మహంకాళి నాగేష్, పిల్లి ముత్తయ్య, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బిసి ఏ లో చేర్చాలని అసెంబ్లీలో మాట్లాడాలని మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కి వినతిపత్రం

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 26:**

మాజీమంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ని కలిసి ముదిరాజ్ హక్కుల గురించి అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడాలని వినతిపత్రం అందించిన ముదిరాజ్ నాయకులు! ముదిరాజులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి – -- ముదిరాజ్ హక్కుల సాధన సమితి! ముదిరాజులను బీసీ లిలి"డి" నుంచి బీసీ "ఏ"లోకి మారుస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ హామీని నేటికీ అమలు చేయలేదని ముదిరాజ్ హక్కుల సాధన సమితి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమం కోసం చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేశారని, అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేపపిల్లల పంపిణీ విషయంలో 10 శాతం కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా టెండర్ల ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. దీనివల్ల మత్స్యకారుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో మత్స్యకారులకు టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలు, చేపలు పట్టే పరికరాలు మరియు ఇతర సామాగ్రి అందించే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్యకారులు, ముదిరాజుల కోసం చెప్పుకోదగిన కొత్త సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు. ముదిరాజులకు బీసీ "ఏ" రిజర్వేషన్ కల్పించడంతో పాటు మత్స్యకారుల సంక్షేమానికి సంబంధించిన పథకాలను పునరుద్ధరించాలని, పెండింగ్లో ఉన్న హామీలను కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశాలపై రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ ముదిరాజ్ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావుని కలిసి వినతిపత్రం సమర్పించారు. ముదిరాజుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని హరీష్ రావును కోరారు. ముదిరాజుల హక్కులు, మత్స్యకారుల సంక్షేమం కోసం తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ముదిరాజ్ హక్కుల సాధన సమితి నాయకులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి హామీల అమలుకు స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు పడిగె ప్రశాంత్ ముదిరాజ్, నంగునూరు మండల అధ్యక్షులు గూళ్ళ మధు మరియు రాగుల సతీష్ , పిట్ల భాస్కర్, పిట్ల సంజీవ్, కుమార్, చందు, బాలరాజు, రఘు, శ్రీనివాస్, వంశీ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955

అక్షర కలం
తెలుగు దినపత్రిక
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# "సే నో టు డ్రగ్స్" నినాదంతో బిఎస్ఎఫ్ఐ అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

మాదకద్రవ్యాల బారిన పడుతున్న యువత, విద్యార్థులను చైతన్యపరిచి వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడాలనే లక్ష్యంతో బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బి ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "సే నో టు డ్రగ్స్" అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ఐ ప్రతినిధులు ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని కలిసి విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న నష్టాలను వివరించారు. అనంతరం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా రూపొందించిన అవగాహన పోస్టర్‌ను సిపి సునీల్ దత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వినియోగం విద్యార్థుల ఆరోగ్యం, చదువు, కుటుంబ సంబంధాలు, వ్యక్తిత్వం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు వివిధ కోచింగ్ సెంటర్స్ లో యువతీ యువకులకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**-"డ్రగ్స్ కాదు... విద్య కావాలి: డ్రగ్స్ కాదు... మంచి భవిష్యత్తు కావాలి"**



అనే నినాదంతో విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి బిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, క్యాంపస్ అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థి సంఘాలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని బిఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి చేసింది. "డ్రగ్స్‌కు నో చెప్పండి: విద్యకు, ఆరోగ్యానికి, జీవితానికి అవును ఎస్ అని చెప్పండి" అని బిఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో (బి ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల అజయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గద్దల నాగరాజు, జిల్లా మహిళా కన్వీనర్ మరికంటి స్పందన, కో-కన్వీనర్ మడప ధనలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జి. గోపి, సిహెచ్.కిషోర్, కోలా సతీష్ తదితరులున్నారు.

# భద్రాచలం పట్టణంలోని శుభాష్‌నగర్ కాలనీలో పోలీసుల ఆధ్వర్యంలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.

**అక్షర కలం / భద్రాచలం**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున భద్రాచలం పట్టణంలోనిశుభాష్‌నగర్ కాలనీలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడంజరిగింది.

కాలనీలోని 262 ఇళ్లను తనిఖీ చేసి, అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కాలనీలోని వాహనాలను తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని, పెండింగ్ చలాన్లు ఉన్న 82 ద్విచక్ర వాహనాలను గుర్తించి, పెండింగ్ చలాన్లను వసూలు చేశారు. సరైన నంబర్ ప్లేట్లు లేని వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. అనంతరం భద్రాచలం డిఎస్పి కాలనీవాసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించి, ప్రజల సమస్యలనుఅడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను సక్రమంగా కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.నంబర్ ప్లేట్లను ట్యాంపర్ చేయడం, నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనిసూచించారు. గంజాయి వినియోగం, విక్రయాలు, అక్రమరవాణావంటిమాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. గంజాయికి బానిసైన వ్యక్తుల వివరాలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే వారిని డీ-అడిక్షన్ కేంద్రాలకు పంపించి పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేరాల నియంత్రణలో భాగంగా కాలనీల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, కొత్త వ్యక్తులకు ఇళ్లను అద్దెకు ఇచ్చే సమయంలో వారి పూర్తి వివరాలను తెలుసుకుని తగిన ధృవీకరణ చేసుకోవాలని ప్రజలకు సూచించారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం సిఐ నాగరాజు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది మరియు పాల్గొన్నారు.





# ఉద్యోగోన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిటి అర్మడ్ రిజర్వుడ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ.. ఏఆర్ఎస్సై గా ఉద్యోగోన్నతి పొందిన కె.ఆదినారాయణ, షేక్. ఖాసీం సాహెబ్, ఏ .రామస్వామి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.ఉద్యోగోన్నతి సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి,మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. పోలీస్ శాఖలో ఉద్యోగోన్నతి అనేది బాధ్యతను మరింత పెంచుతుందని పేర్కొంటూ, నూతన హోదాకు అనుగుణంగా క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# ఈద్ మిలాద్-ఉన్-నబీ సందేశంతో యువతలో మానవత్వం పెంపొందాలి ..సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్

**అక్షర కలం, అందోలు:**

ఈద్ మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ముస్లిం సోదర, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ (స) ప్రపంచానికి అందించిన ప్రేమ, కరుణ, దయ, సహనం, సోదరభావం వంటి గొప్ప సందేశాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రవక్త మహమ్మద్ (స) జీవితం యావత్ మానవాళికి మార్గదర్శకమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలంతా ఒకరి మత విశ్వాసాలు, ఆచార సంప్రదాయాలను మరొకరు గౌరవించుకుంటూ, పరస్పరం సహకరించుకుంటూ ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా యువత మంచి ఆలోచనలతో ముందుకు సాగుతూ సమాజంలో శాంతి, మతసామరస్యం, సోదరభావం, మానవత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఇంటా ఆనందం, శాంతి, సుఖసంతోషాలు నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.



# అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రఘునాథపాలెం మండలం జింకలతాండలో**

**13 ఎకరాల్లో గురుకుల పాఠశాల**

**నిరుపేద విద్యార్థులకు 10 శాతం ఉచిత సీట్లు**

**స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేసిన మంత్రి**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

గిరిజన ప్రాంతంలో విద్యా ప్రమాణాలను మరింత పెంచడంతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు సైతం నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించే దిశగా రఘునాథపాలెం మండలం జింకలతండాలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామినారాయణ గురుకుల పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి బుధవారం భూమిపూజ, శంఖుస్థాపన చేశారు.విద్యతో పాటు మానవతా విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా విద్యాబోధన సాగనుందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా గురుకుల్ విద్యా విధానం ఉండనుందన్నారు.తెలంగాణలో స్వామినారాయణ గురుకుల్‌కు ఇది 5వ విద్యాసంస్థ అని మంత్రి అన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉండే సీట్లలో 10 శాతం సీట్లను ఎలాంటి ఫీజు లేకుండా నిరుపేద విద్యార్థులకు కేటాయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు అప్పగించారన్నారు. దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందే అవకాశం లభించనుందని తెలి ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, స్వామీ నారాయణ్ గురుకుల్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టి ఓ ఎస్ ఎస్ ) పోస్టర్ ఆవిష్కరణ....



**మెదక్, ఆగస్టు 26(అక్షర కలం)**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టి ఓ ఎస్ఎస్ )ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఎస్ ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ ప్రవేశాలపై రూపొందించిన ప్రచార పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ బుధవారం విద్యాశాఖాధికారి . రాజు , అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీమోహన్, విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ రాజు, మెదక్ జిల్లా టి ఓ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ఎ.వరప్రసాద్, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవకాశాన్ని చదువు మధ్యలో మానేసిన 14 సంవత్సరాలు పైబడిన విద్యార్థుల కు మరియు యువతి యువకులకు చక్కని అవకాశం కాబట్టి వినియోగించుకోవాలని అన్నారు.

# మండల కేంద్రం కొల్చారంలో1096 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ....

**- ఘనంగా ప్రారంభించిన సర్పంచ్ దేవన్నగారి శేఖర్....**




**కొల్చారం,ఆగస్టు 26(అక్షరకలం)**

మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్ర కొల్చారం గ్రామానికి మంజూరైన 1096 స్మార్ట్ రేషన్ కార్డులను బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించి లబ్ధిదారులకు సర్పంచ్ దేవన్న గారి శేఖర్ అందజేశారు. స్మార్ట్ రేషన్ కార్డులను అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. గత 15 ఏళ్లుగా కొత్త రేషన్ కార్డులు మంజూరు కాలేదని వారు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ చేతుల మీదుగా అందించారు అనంతరం సర్పంచ్ దేవన్న గారి శేఖర్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు చేరవేస్తూ వారి కళ్లలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రతి పేద కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందించడంతో పాటు కార్డుదారులకు ఆరు కిలోల సన్నబియ్యం అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరంపల్లి రాణి గోపి, వార్డు సభ్యులు కృష్ణ, అంజనిపుత్ర, సత్యనారాయణ, షేకులు, ఎర్రోళ్ల శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వర్ రెడ్డి, మాజీ ఆశన్న గారి శ్రీశైలం, జిపిఓ స్వామి దాస్, బొజ్జ వెంకటరమణ, డాక్టర్ బాలరాజు, కరోబార్ వడ్లప్రభాకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆదివాసి పల్లెలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి... కొండా చరణ్,

**అక్షర కలం / భద్రాచలం**

చర్లమండలోపలులోతట్టుగ్రామాలను లోక్ రక్షక్ పార్టీనాయకత్వ బృందం పర్యటించి సందర్శించడం జరిగింది ఇందులో భాగంగానే సుబ్బంపేట పంచాయతీలోని. క్రాంతి పురం రాజయ్య నగర్ ఆదివాసి గ్రామాలకు వెళ్లి అక్కడ ఉన్న ప్రజలతో వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ పర్యటనలో లోక్ రక్షక్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ జోన్ ఇంచార్జ్ కొండా చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూస్వాతంత్రసమరయోధుల సంఘసంస్కర్తల స్ఫూర్తితో సంస్కరణ భారత్ సమృద్ధి భారత నిర్మాణము కై పనిచేస్తూ లోక్ రక్షక్ పార్టీ ముందుకు కొనసాగుతుందని తెలిపారు, పార్టీ పై కమిటీ పిలుపులో భాగంగా ఈ పర్యటననిర్వహించడం జరిగిందని తెలిపారు ఫిఫ్త్ షెడ్యూల్లో మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ఆదివాసి గ్రామాలైన రాజయ్య నగర్, క్రాంతి పురం గ్రామాలాకి కరెంటు లేకపోవడం ఎంతో బాధాకరమైన విషయమని విచారించారు 20 సంవత్సరాలుగా వీరు ఇక్కడ ఈ అడవి ప్రాంతంలో నివాసం ఉంటున్నారని. ఇన్ని ఏళ్లుగా కరెంటు లేకుండా నివసించడం అనేది ఎంతో ఇబ్బందితో కూడుకున్న విషయమని అన్నారు. ఫారెస్ట్ అధికారులు క్లియరెన్స్ ఈయకపోవడం కారణంగానే విద్యుత్ అధికారులు కరెంటు సౌకర్యం కల్పించడానికి ముందుకు రావడంలేదని ప్రజలు తెలుపుతున్నారని అన్నారు. గ్రామం అంటూ ఉన్న తర్వాత ఆ గ్రామంలో ప్రజలు నివాసం ఉంటున్నందున కచ్చితంగా వారికి విద్యుత్ సౌకర్యం కల్పించాల్సినటువంటి అవసరం ఉంది దీనికి కులంతో మతంతో ప్రాంతంతో ముడి పెట్టకుండా మానవత దృక్పథంతోటైనా ఉన్నత పోలీస్ ఫారెస్ట్ ఐటిడిఏ అధికారులు సహృదయంతో ఆలోచించి రాజయ్య నగర్ క్రాంతి పురం గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి విస్తృత స్థాయి సమావేశ జయప్రదానికై లోక్ రక్షక్ పార్టీ నాయకులు, శ్రేణులు ప్రజలు పాల్గొని జయప్రదం చెయ్యాలని అక్రమ జయప్రదానికి తమ వంతు హార్దిక ఆర్థిక సహకారాన్ని అందించాలని అశేషప్రజానీకాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల లోక్ రక్షక్ పార్టీ నాయకులు ఎస్.కె భాషా, ఎష్ట్ర.సుజాత,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# క్రషర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**బ్లాస్టింగ్ వల్ల బోరు నష్టపోయిన రైతుకు పరిహారం ఇప్పించాలి.**

**దుమ్ము వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించాలి.**

**జిల్లా కార్యదర్శి .వెంకటస్వామి**

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

గట్టు మండలం సల్కాపురం గ్రామ శివారులో మెగా కంపెనీ వారు భారత్ మాల రోడ్డు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన కంకర క్రషర్ మిషన్ వల్ల చుట్టు పక్కల పంటపొలాలు దుమ్ము, ధూళి తో నిండిపోయి రైతులు పంటలు నష్టపోతున్నారని,కంకరకోసం పక్కన ఉన్న జోగన్ గట్టు గుట్టలో పెద్ద పెద్ద రాళ్లను బ్లాస్టింగ్ పెట్టి పగలగొడుతున్నారని,బ్లాస్టింగ్ శబ్దానికి భూమి కంపించి పక్కన సల్కాపురం గ్రామానికి చెందిన రైతు యేసు కు చెందిన వ్యవసాయ పొలంలో గత రెండు సంవత్సరాల క్రితం బోరు మోటార్ భూమిలో కుంగి పోయిందని,ఇట్టి విషయమై క్రషర్ కంపెనీ యాజమాన్యానికి ఆ రైతు గత సంవత్సర కాలంగా పిర్యాదులు



చేసినా పట్టించు కోవడం లేదని,బోరు మునిగి పోవడము,నీరు లేక మూడు ఎకరాల భూమి బీడుగా మారడము చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోవడం వల్ల రైతు ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యాడని యేసు ఆత్మహత్యా యత్నానికి క్రషర్ కంపెనీ యాజమాన్యమే కారణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి అన్నారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి చికిత్స పొందుతున్న సల్కాపురం గ్రామానికి చెందిన రైతు ఏసును బుధవారం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి నందు జూవీ జిల్లా కమిటీ బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి మాట్లాడుతూ... రైతు ఏసుకు జరిగిన నష్టానికి కారణం క్రషర్ కంపెనీ యాజమాన్యమేనని బోరు మోటార్ కు మరియు పంట నష్టానికి పూర్తిగా పరిహారం క్రషర్ కంపెనీ యాజమాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రషర్ నిర్వహణకు గుట్టల్లో రాళ్లు తీసుకోవడానికి దుమ్ము ధూళి పంట పొలాలు గ్రామాల్లోకి వస్తున్నందుకు వీటన్నింటికీ ప్రభుత్వ అనుమతులు జిల్లా అధికారులు పరిశీలించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకొని కంపెనీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతు ఏసుకు పూర్తిగా నష్టపరిహారం కంపెనీతో ఇప్పించాలని డిమాండ్ చేశారు. హాస్పటల్లో రైతును పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు,వివి.నరసింహ ఉన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలడంతో గుడిసె దగ్ధం --- స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని దౌదర్‌పల్లి 7వ వార్డు, బండభావి సమీపంలో చిలుకల మేకల కృష్ణారావుకు చెందిన గుడిసెలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలడంతో భారీగా మంటలు చెలరేగి గుడిసె పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని సామగ్రి, బట్టలు, నిత్యావసర వస్తువులు తదితరాలు పూర్తిగా కాలిపోయాయి.ప్రమాద విషయం తెలుసుకున్న 7వ వార్డు కౌన్సిలర్ టీఎన్ఆర్ జగదీశ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తక్షణ సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. అలాగే కుర్వ గోపాల్ రూ.5,000 ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న దాతలు మరింతగా ముందుకు వచ్చి సహాయం చేయాలని స్పందన ఫౌండేషన్ అధ్యక్షులు కోరారు.బాధిత కుటుంబానికి బియ్యం, బట్టలు, నిత్యావసర వస్తువులు లేదా ఆర్థిక సాయం అందించాలనుకునే దాతలు కుటుంబానికి నేరుగా అందించవచ్చని, లేదా స్పందన ఫౌండేషన్ అధ్యక్షులకు అందజేస్తే ఆ సహాయాన్ని బాధిత కుటుంబానికి చేరవేస్తామని తెలిపారు. ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు, సేవా సంస్థలు, ప్రజలు తమకు తోచిన విధంగా సహకరించాలని స్పందన ఫౌండేషన్ అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన మిలాద్-ఉన్-నబీ వేడుకలు....

**- పోలీసుల పటిష్ట బందోబస్తు....**

**- ప్రశాంతంగా ముగిసిన వేడుకలు....**

మెదక్, ఆగస్టు 26(అక్షరకలం)

మెదక్ జిల్లా వ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా ముగిశాయి. మెదక్ టౌన్, చేగుంట, శంకరంపేట-ఏ, టేక్మాల్, నార్సింగి, నర్సాపూర్ పట్టణాలతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. వేడుకలు,



ప్రార్థనలు, ఊరేగింపుల సందర్భంగా ప్రజల రాకపోకలు, ప్రధాన కూడళ్లు, ప్రార్థనా మందిరాలు, సున్నితమైన ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించారు. ఊరేగింపుల సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో నియంత్రణ చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలు, మొబైల్ పెట్రోలింగ్, రూట్ మొబైల్ బృందాల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించారు. మత



సామరస్యం, పరస్పర గౌరవం, శాంతియుత వాతావరణాన్ని కాపాడుతూ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలకు జిల్లా పోలీసు శాఖ కృతజ్ఞతలు తెలిపింది. పోలీసులకు సహకరించిన మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులను అధికారులు అభినందించారు.జిల్లాలో అన్ని పండుగలను శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహిస్తూ మెదక్ జిల్లా ప్రశాంతతకు ప్రజలు సహకరించాలని జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

## బిజ్వారంలో ఇంద్రమ్మ ఇల్లు ప్రారంభం

**ఎమ్మెల్యే కుమారుడు సాయి సాకేత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**



గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో ఉప్పర్ నరేష్‌కు మంజూరైన ఇంద్రమ్మ ఇంటి నిర్మాణం పూర్తికావడంతో బుధవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన గృహాన్ని ప్రారంభించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇంద్రమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై. రాజారెడ్డి, పెద్దపల్లి అజయ్, నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎలుక వెంకటన్న, బ్రహ్మయ్య, ఆశన్న, చిన్నగోవిందు తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ వేడుకల్లో దేశ రక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

**-- ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ్ ప్రముఖ్ తిరుమల్ జీ పిలుపు**

రాయికల్, ఆగస్టు 26( అక్షర కలం):

ప్రపంచ దేశాలన్నీ నేడు భారత్ వైపు ఆసక్తిగా చూస్తున్నాయని, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం దిశగా దేశం వేగంగా ప్రయాణిస్తోందని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత



సహకార్యవాహ్ ప్రముఖ్ తిరుమల్ జీ అన్నారు. రాయికల్ పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా పాల్గొన్న తిరుమల్ జీ మాట్లాడుతూ దేశ ఔన్నత్యం, అభివృద్ధి కోసం ప్రతి భారతీయుడు తన బాధ్యతను గుర్తించి పనిచేయాలని పిలుపునిచ్చారు. భారతీయ సమాజం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, దేశ భవిష్యత్తు కోసం ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఆడపిల్లలు లవ్ జిహాద్ వంటి మోసపూరిత పరిణామాల బారిన పడకుండా కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. భారతదేశంలోని ఆరు లక్షల గ్రామాల్లో నిత్య శాఖలు నిర్వహించే లక్ష్యంతో ముందుకు సాగాలని తెలిపారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 4 వరకు ప్రతి గ్రామంలో శాఖ కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేయాలని స్వయంసేవకులకు పిలుపునిచ్చారు. ప్రతి భారతీయుడు వందేమాతరం గేయాన్ని పూర్తిగా నేర్చుకోవాలని, కుటుంబ రక్షణతో పాటు దేశ రక్షణను కూడా తన బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక ఐక్యతతో సమాజ నిర్మాణంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్వయంసేవకులు, విద్యార్థులు,రాయికల్ పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో ఘనంగా జష్నే ఈద్ మిలాద్-ఉన్-నబీ ర్యాలీ..

**లిపాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్**

అక్షర కలం, అందోలు:

జష్నే ఈద్ మిలాద్–ఉన్–నబీ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో మిలాద్–ఉన్–నబీ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. స్థానిక వెంకటేశ్వర థియేటర్ వద్ద ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్న వారికి శీతల పానీయాలు, తాగునీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. అన్ని మతాలు, వర్గాల ప్రజలు పరస్పర గౌరవం, సహనం, సోదరభావంతో కలిసి మెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు. శాంతి, ఐక్యత, మానవత్వం, సమానత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. జష్నే ఈద్ మిలాద్–ఉన్–నబీ ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులు, యువతకు మాద్రి పృథ్వీరాజ్ పండగ శుభాకాంక్షలు తెలియజేయశారు.





## పాలిటెక్నిక్ విద్యార్థుల నాయనమ్మ డిమాండ్లను పరిష్కరించాలి

**తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి**




అక్షర కలం, అందోలు:

జీవో నంబర్ 97ను రద్దు చేయాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా హోన్నాపూర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ధర్నాకు దిగారు. కళాశాల తరగతులను బహిష్కరించి నిరసన తెలుపుతూ. విద్యార్థులు కళాశాల ఎదుట బైఠాయించారు. విద్యార్థుల నిరసన ధర్నాకు మద్దత్తుగా తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థుల ధర్నాకు భారత రాష్ట్ర సమితి తరుపున బాసటగా గెలుస్తామని హెచ్చరించారు.

## వ్యక్తి ఆత్మహత్యా యత్నం..

**సకాలంలో కాపాడిని పోలీసులు**

నిజామాబాద్ జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి యత్నించాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమందించడంతో వారు వచ్చి కాపాడారు. ఈ ఘటన ధర్పల్లి మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ధర్పల్లి మండల కేంద్రంలోని కాలనీకి చెందిన మందుల గణేలిష్ కుటుంబ కలహాల కారణంగా జీవితంపై విరక్తి చెంది, చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడు. ఈ విషయం 100 దయల్‌కు సమాచారం అందడంతో వెంటనే పోలీసు సిబ్బంది స్పందించారు. సమాచారం తెలుసుకున్న దర్పల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ నరేందర్ వెంటనే చెరువు వద్దకు చేరుకుని, ప్రాణాపాయ స్థితిలో చెరువులో ఉన్న గణెలిష్‌ను గుర్తించి, చెరువులోకి దిగి అతడిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చి ప్రాణాలు కాపాడారు. కానిస్టేబుల్ నరేందర్ సమయస్ఫూర్తితో స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడినందుకు పోలీసు అధికారులు ఆయనను అభినందించారు.

## కోడెల మృతి కారకులపై చర్యలు తప్పవు

**గోశాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించిన ఆది**

వేములవాడ,

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ తిప్పాపూర్ గోశాలలో ఐదు కోడెలు మృతి చెందాయి. ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. గోశాల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గోశాలలో కోడెల సంరక్షణ, నిర్వహణపై అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో తిప్పాపూర్ గోశాలను బుధవారం ఆది శ్రీనివాస్ సందర్శించారు. గోశాలలో పరిస్థితులను పరిశీలించి, కోడెలకు అందుతున్న సంరక్షణ, ఆహారం, వైద్య సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా గోశాల నిర్వహణ ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో 40 ఎకరాల్లో ఆధునిక గోశాల నిర్మించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆది శ్రీనివాస్ వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాల సామర్థ్యాన్ని పెంచుతున్నామని తెలిపారు. అవసరమైన మేరకు కోడెలను ఇతర ప్రాంతాలకు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. భక్తులు సమర్పించే నిజ కోడెలను గోశాలకు తీసుకువచ్చిన వెంటనే ప్రత్యేకంగా క్వారంటైన్‌లో ఉంచాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా వచ్చే కోడెల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన తర్వాతే వాటిని ఇతర కోడెలతో కలపాలని సూచించారు. దీనివల్ల వ్యాధుల వ్యాప్తిని అరికట్టే అవకాశం ఉంటుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. అలాగే, పాలు మానేసిన కోడెలను మాత్రమే భక్తులు స్వామివారికి సమర్పించాలని ఆది శ్రీనివాస్ సూచించారు. గోశాలలో కోడెలకు మెరుగైన సంరక్షణ అందించడంతో పాటు భక్తుల విశ్వాసాన్ని మరింత పెంపొందించే విధంగా నిర్వహణ ఉండాలని స్పష్టం చేశారు. దు కోడెల మృతికి గల కారణాలపై పూర్తిస్థాయిలో వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది నిర్లక్ష్యం నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

## మొరాయించిన యంత్రం

## బియ్యం పంపిణీలో ఇబ్బంది

కొత్తగూడెం సర్వర్ మొరాయించడంతో రేషన్ బియ్యం పంపిణీ నిలిచిపోయి లబ్దిదారులు ఇబ్బందులు పడ్డారు. బుధవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామ పంచాయతీలోని రేషన్ దుకాణం వద్ద లబ్దిదారులు రేషన్ బియ్యం కోసం వెళితే వేలిముద్రలు తీసుకునే యంత్రం మొరాయించింది. దీంతో గంటల కొద్దీ లబ్దిదారులు రేషన్ బియ్యం కోసం వచ్చి పడిగాపులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ గుండి బాబూరావు, మహంకాళి రామారావు దుకాణం వద్దకు వెళ్లి లబ్దిదారుల ఇబ్బందులను గమనించి డిప్యూటీ తాసీల్దార్‌కు సమాచారం ఇచ్చి ఆయనను అక్కడకు పిలిపించి పరిస్థితిని వివరించారు. ప్రభుత్వం మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇస్తుండగా సర్వర్ పనిచేయకపోవడం, ఈ నెల 30వ తేదీ వరకే గడువు ఉండడంతో రేషన్ అందని లబ్దిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి అర్హుడికి బియ్యం అందేవరకు రేషన్ పంపిణీని ఆపవద్దని సర్పంచ్, ఉపసర్పంచ్ అధికారులను కోరారు.

# అప్పు కంటే ప్రాణం విలువైనది

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26:**

ఆర్థిక సమస్యలు మనిషిని మానసికంగా కుంగదీస్తాయి. అప్పులు, కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ సమస్యలు, వ్యాపారంలో నష్టాలు, పిల్లల చదువులు, అనారోగ్య ఖర్చులు.. ఇలా ఎన్నో కారణాలు మనిషిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తాయి. కొన్ని సందర్భాల్లో సమస్యల నుంచి బయటపడే మార్గం కనిపించక ఆత్మహత్యే పరిష్కారమని భావించే పరిస్థితి ఏర్పడుతుంది. కానీ ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఆర్థిక సమస్యలు, సంబంధాల్లో కలహాలు, నష్టాలు, ఒంటరితనం వంటి పరిస్థితులు ఆత్మహత్య ఆలోచనలకు దారితీసే ప్రమాద కారకాలుగా ఉండవచ్చు. అయితే ఆత్మహత్యలను నివారించవచ్చని కూడా డబ్ల్యూ హెచ్ ఓ స్పష్టం చేస్తోంది. అప్పు ఎంత పెద్దదైనా అది ఒక ఆర్థిక సమస్య మాత్రమే. దానికి పరిష్కారం కోసం కుటుంబ సభ్యులతో మాట్లాడటం, అప్పుదారులతో చర్చించడం, వాయిదాలు కోరడం, చట్టపరమైన మార్గాలను ఆశ్రయించడం, అవసరమైతే ప్రభుత్వ సహాయ పథకాలను వినియోగించుకోవడం వంటి అనేక మార్గాలు ఉన్నాయి. కానీ ఒకసారి ప్రాణం కోల్పోతే తిరిగి పొందలేం. అందుకే అప్పులు తీర్చలేకపోతున్నామని ప్రాణాలు తీసుకోవడం కాదు.. సమస్యను ఎదుర్కొని పరిష్కారం కోసం ప్రయత్నించాలి.

సమస్యను దాచకుండా చెప్పాలి

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తి తన బాధను ఒంటరిగా మోసుకెళ్లకూడదు. భార్య, భర్త, తల్లిదండ్రులు, పిల్లలు, స్నేహితులు, బంధువులు లేదా నమ్మకమైన వ్యక్తితో తన పరిస్థితిని పంచుకోవాలి.

నా సమస్యను ఎవరికీ చెప్పకూడదు అనే ఆలోచన మరింత ఒత్తిడికి దారితీస్తుంది. సమస్య గురించి మాట్లాడటం బలహీనత కాదు. సహాయం కోరడం ధైర్యానికి గుర్తు.

కుటుంబం అండగా నిలవాలి

ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తిని నిందించడం, అవమానించడం లేదా నీ వల్లే కుటుంబం నష్టపోయింది అని మాట్లాడటం పరిస్థితిని మరింత తీవ్రం చేయవచ్చు. అటువంటి సమయంలో కుటుంబ సభ్యులు ముందుగా వ్యక్తి మాట వినాలి. అవసరమైతే వైద్యులు, కౌన్సిలర్లు లేదా మానసిక ఆరోగ్య



నిపుణుల సహాయం తీసుకోవాలి. మానసిక ఆరోగ్య సమస్యలకు చికిత్స, కౌన్సెలింగ్ వంటి సహాయాలు అందుబాటులో ఉన్నాయని డబ్ల్యు హెచ్ ఓ పేర్కొంటోంది.

యువతలో అవగాహన అవసరం

ఉద్యోగం రాకపోవడం, వ్యాపారంలో నష్టం, విద్యా ఒత్తిడి, ప్రేమ లేదా కుటుంబ సమస్యలు వంటి కారణాలతో యువతలో తీవ్రమైన మానసిక ఒత్తిడి ఏర్పడవచ్చు. అందుకే పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సమస్య వచ్చింది అంటే జీవితం ముగిసినట్టు కాదు అనే ఆలోచనను సమాజంలో బలంగా పెంపొందించాలి.

**సమాజం బాధ్యత తీసుకోవాలి**

ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తిని ఒంటరిగా వదిలేయకుండా సమాజం అండగా నిలవాలి. అవసరమైనప్పుడు ఆర్థిక సలహా, న్యాయ సహాయం, ఉపాధి అవకాశాలు, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సహాయాలను అందించే వ్యవస్థలు బలోపేతం కావాలి.

ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలో సమస్య ఏదైనా చెప్పండి.. పరిష్కారం కోసం కలిసి ఆలోచిద్దాం అనే వాతావరణం ఏర్పడాలి.

చివరగా..

అప్పు పోతే డబ్బు పోయింది.. ఉద్యోగం పోతే మరో ఉద్యోగం వెతుక్కోవచ్చు..

వ్యాపారంలో నష్టం వస్తే మళ్లీ ప్రారంభించవచ్చు..

కానీ ప్రాణం పోతే తిరిగి తీసుకురాలేం.

అందుకే ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ ఒకటే సందేశం.

కష్టాలు శాశ్వతం కావు. పరిస్థితులు మారుతాయి. సహాయం కోరండి. సమస్యను పంచుకోండి. పరిష్కారం కోసం ప్రయత్నించండి. కానీ ఆత్మహత్యకు మాత్రం ఎప్పుడూ చోటివ్వకండి.

జీవితం విలువైనది..

ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది..

ఆత్మహత్య పరిష్కారం కాదు.



సఖ్యత -వన్ స్టెప్ సెంటర్, అడ్వకేట్ రాజలింగు మోతె

అక్షర కలం తెలుగు దినపత్రిక

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్న సిరిసిల్ల

## ప్రేమ, దయ, కరుణ, సోదరభావమే ప్రవక్త బోధనలు

**మిలాద్-ఉన్-నబీ ర్యాలీలో కలెక్టర్, సీపీ**



**కరీంనగర్, ఆగస్టు26 ( అక్షర కలం ):**

ప్రవక్త మహమ్మద్ ప్రపంచానికి ప్రేమ, దయ, కరుణ, సహనం, సోదరభావం వంటి గొప్ప విలువలను బోధించారని కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. మిలాద్-ఉన్-నబీ సందర్భంగా కరీంనగర్‌లో నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త బోధనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, మతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలంతా సోదరభావంతో మెలగాలని సూచించారు. శాంతి, ఐక్యతను కాపాడుతూ మానవతా విలువలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. మిలాద్-ఉన్-నబీ ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభాగ్యాన్ని నింపాలని ఆకాంక్షించారు.

## ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి రావడం జరిగింది... ప్రజా సేవే భగవంతుని సేవ గా భావిస్తా: ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల ఆగస్టు 26 (అక్షర కలం)**

పట్టణ 12వ వార్డు ధరూర్ క్యాంప్ శ్రీ కోదండ రామాలయం లో టిటిడి నిధులు 10 లక్షలతో నిర్మించిన భజన మందిరాన్ని బుధవారం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అంతకుముందు రామాలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి రావడం జరిగింది .ప్రజా సేవే భగవంతుని సేవ గా భావిస్తా... పట్టణంలో అన్ని ఆలయాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం జరిగిందని. మన ధర్మాన్ని సంస్కృతిని మనం కాపాడుకోవాలి ఇతర మతాలను గౌరవించాలి. ఆలయాల్లో వి ఐ పి లకే సేవలు కాకుండా సాధారణ భక్తులకు ఆలయాల్లో ప్రాధాన్యత కల్పించడం కమిటి బాధ్యత అన్నారు. దైవారాధన ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుంది అని అన్నారు. సర్వేజన సుఖినోభవంతు అనేది హిందూ ధర్మం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వాణి శ్రీనివాస్,కమిషనర్ సత్య ప్రణవ్ ,ఐజజ అధ్యక్షులు గజంగి నందయ్య,ఖఐజజ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు, కౌన్సిలర్ ప్రశాంత్ రావు,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఆలయ చైర్మెన్ హరీష్, కమిటి సభ్యులు ,మాజీ ఆలయ చైర్మెన్ నరేష్ ,మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు,నాయకులు,భక్తులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల భరోసా

**జమ్మికుంట, ఆగస్టు26 ( అక్షర కలం ):**

ఆర్థిక సమస్యలతో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన దాసరి సుజాత భర్త రాముమూర్తి కుటుంబానికి విద్యోదయ పాఠశాల ఉపాధ్యాయులు మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సుజాత కుటుంబాన్ని ప్రిన్సిపాల్ ధనుంజయ్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం బుధవారం పరామర్శించింది. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబాన్ని ఓదార్చిన ఉపాధ్యాయులు ఈ కష్ట సమయంలో సుజాతకు, ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం ఉపాధ్యాయులంతా తమ వంతుగా రూ.6 వేల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టకాలంలో తోటి ఉద్యోగికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ.. సుజాత ఒంటరిగా భావించాల్సిన అవసరం లేదని, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఎల్లవేళలా ఆమెకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ



సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాజు, సమ్మయ్య, శేఖర్, శ్రీనివాస్, శివ తదితరులు ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రహీమ్, గౌతమ్, పాల్గొన్నారు.

## విదేశీ విద్యా పర్యటనకు ఎంపిక

**రాయికల్ ఆగస్టు 26(అక్షర కలం):**

రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విదేశీ విద్యా అధ్యయనానికి గాను సింగపూర్ దేశ పర్యటనకు ఎంపిక కావడం జరిగింది. సెప్టెంబర్ 19 నుండి 26 వరకు జరిగే ఈ పర్యటనలో ఆ దేశంలో నిర్వహిస్తున్న ఉత్తమ బోధనా విధానాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాధికారి రాము, రాయికల్ మండల విద్యాధికారి రాఘవులు, మండల ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.



# అమెరికా, కెనడా మధ్య వాణిజ్య యుద్ధం

### అగ్రరాజ్యంపై ప్రతీకార సుంకాలు విధించిన కెనెడా

**కెనడా,**

అమెరికా, కెనడా మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్రమవుతోంది. అమెరికా ఇప్పటికే 50 శాతం సుంకాలతో విరుచుకుపడగా.. కెనడా సైతం అగ్రరాజ్యంపై తాజాగా ప్రతీకార సుంకాలు విధించింది. 27.6 బిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన.. 700లకు పైగా అమెరికా వస్తువులపై టారిఫ్‌లు విధిస్తున్నట్లు ఆ దేశ పరిశ్రమల శాఖ మంత్రి ఫ్రాంకోయిస్-ఫిలిప్ షాంపేన్ ప్రకటించారు. 25 శాతం సుంకాలు ఉన్న వస్తువుల్లో గృహోపకరణాలు, జున్ను వంటి పాల ఉత్పత్తులు, చేపలు, సముద్రపు ఆహారం వంటివి ఉన్నాయి. ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులతో పాటు ఫర్నిచర్, వస్త్రాలకు అత్యధికంగా 50 శాతం సుంకాలు అమల్లోకి రానున్నాయి. మరికొన్ని వస్తువులు, ఉత్పత్తులపై 15, 25 శాతం చొప్పున ప్రతిసుంకాలు విధించింది. కెనడియన్ కార్లు, ట్రక్కులు, ఆటోమోటివ్ విడిభాగాలు ఉక్కు దిగుమతులపై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో ఈ తాజా ప్రకటన వెలువడింది. అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలతో పాటు, దేశీయ వ్యాపారాలు, కార్మికుల కోసం కెనడా 7.5 బిలియన్ కెనడియన్ డాలర్లతో సహాయ ప్యాకేజీని ప్రకటించింది. 'అమెరికా ప్రతిపాదించిన కొత్త నిబంధనలు కెనడా ప్రయోజనాలకు అనుకూలంగా లేవు. కెనడా నుంచి ఎక్కువ ఆశిస్తున్న అగ్రరాజ్యం.. ప్రతిఫలంగా మాకు చాలా తక్కువ వనరులను ఇస్తోంది. అందువల్లే మా కార్మికులు, వ్యాపారాలు, వ్యూహాత్మక రంగాలు.. జాతీయ ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండేందుకు ఆ దేశంతో చర్చలు నిలివేశాం' అని కెనడా ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కెనడా దశాబ్దాలుగా అమెరికాను దోచుకుంటోందని మరోవైపు అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్ హౌస్ ఆరోపించింది. తాజా సుంకాలతో ట్రంప్ దాని దోపిడీకి ముగింపు పలికారని తెలిపింది. వివక్షపూరితమైన ఆ దేశ వాణిజ్య పద్ధతులను ఇకపై తాము అంగీకరించబోమని స్పష్టం చేసింది. 'చర్చల సమయంలో ఉక్కు, అల్యూమినియం, కలప ఇతర వస్తువులపై భారీ తగ్గింపులు చేపట్టడానికి హామీ ఇచ్చాం. ప్రపంచంలోని ఏ దేశానికీ ఇవ్వని ప్రాధాన్యతను కెనడాకు ఇచ్చాం. అయినప్పటికీ ఒప్పందం నుంచి వైదొలిగారు. చర్చలకు బదులుగా ప్రతీకారాన్ని ఎంచుకున్నారని పేర్కొంది.

## పార్టీ జెండాలు ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ

**కొత్తగూడెం,**

బీఆర్ఎస్ పార్టీకి గ్రామాల్లో కార్యకర్తలే పునాదిరాళ్లు వంటి వారిని అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం మద్దుకూరు, రావికంపాడు గ్రామాల్లో గ్రామ కమిటీల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పార్టీ దిమ్మలను ప్రారంభించి పార్టీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మెచ్చ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అలివిగానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. రైతులకు కనీసం ఎరువులు ఇవ్వలేని ప్రభుత్వం భేషరతుగా రైతాంగానికి క్షమాపణ చెప్పాలన్నారు. అనంతరం అయ్యన్నపాలెం గ్రామంలో అకస్మాత్తుగా మృతి చెందిన ఆటో డ్రైవర్ నాగులు మీరా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, శ్రేణులు, గ్రామ, మండల కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

## సింగరేణికి మనమంతా రుణపడి ఉన్నాం

కొత్తగూడెం సింగరేణికి మనమంతా కష్టపడి పనిచేస్తే సంస్థ అభివృద్ధి చెందుతుంది. సంస్థ బాగుంటే మనమూ బాగుంటాం అని సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ ఏజీఎం సీహెచ్ రామకృష్ణ అన్నారు. ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న సందర్భంగా బుధవారం రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్‌లో ఏరియాలో పని చేస్తున్న సుమారు 400 మంది కాంట్రాక్ట్ కార్మికులతో రామకృష్ణ దంపతులు, భోజనాలు ఏర్పాటు చేసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు రామకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ మనకు కేవలం ఉద్యోగం మాత్రమే ఇవ్వలేదు. మన కుటుంబాలకు జీవనాధారాన్ని కల్పించింది. అందుకే సంస్థ పట్ల ప్రతి ఒక్కరికీ బాధ్యత, గౌరవం ఉండాలి. విధుల్లో క్రమశిక్షణ, అంకితభావం చాలా ముఖ్యం. మన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడే సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ సూపర్‌వైజర్లు గూడెల్లి యాకయ్య, వాల్వ్ ఆపరేటర్లు, పంప్ డ్రైవర్లు, సివిల్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యార్థులు ముందుకు సాకాలి

**ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్**

**గురువు డోలీ రాజనర్సయ్యకు ఘన సన్మానం**

**అక్షరకలం/ ఖమ్మం ఆగస్టు 26:**



విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్ది, ఉన్నత వ్యక్తులుగా ఎదిగేలా మార్గదర్శకం చేసేలా కృషి చేసిన గురువులను ఎప్పటికీ మర్చిపోవద్దని ఇంటెలిజెన్స్ ఎస్పీ డి. రమేష్ అన్నారు. రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ డోలీ రాజనర్సయ్య 87వ పుట్టినరోజు వేడుకలను ఖమ్మం ఖానాపురం హవేలీ మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిష్యుడు, ఇంటెలిజెన్స్ ఎస్పీ డి. రమేష్ ఈ వేడుకలను ఆత్మీయంగా నిర్వహించారు. తనతో పాటు అనేకమంది విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్ది, ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దారని అన్నారు. క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలిలో రాజనర్సయ్య అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని, 87 ఏళ్ల వయస్సులోనూ ఆయన ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మినీ ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతంలో నాటారు. ఈ కార్యక్రమంలో శిష్యులు, అభిమానులు, సీనియర్ వాకర్ ఆలేటి శ్రీనివాసరావుతో పాటు పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం

## మంచిర్యాలలో గెజిటెడ్ అధికారుల జేఏసీ రెండవ సన్నాహక సమావేశం..

మంచిర్యాల, ఆగస్టు 26: ఉద్యోగులఎదుర్కొంటున్న సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల జేఏసీ మంచిర్యాల జిల్లా ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అన్ని ఉద్యోగ సంఘాలు ఐక్యంగా ముందుకు సాగాలని నిర్ణయించారు.తెలంగాణ గెజిటెడ్ అధికారుల జేఏసీ మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాలలోని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సమావేశ మందిరంలో రెండవ సన్నాహక సమావేశం నిర్వహించారు. జేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, పెన్షనర్ల సంఘాలు, కార్మిక సంఘాలు, శాఖల ప్రతినిధులు హాజరయ్యారు.సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న ఆర్థిక ప్రయోజనాలు, ప్రభుత్వం పరిష్కరించాల్సిన ప్రధాన డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘాలన్నీ సమిష్టిగా కృషి చేయాలని తీర్మానించారు.సమావేశంలో ప్రధానంగా రెండవ వేతన సవరణ సంఘం సిఫారసులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఆరు విడతల కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బిల్లుల చెల్లింపునకు ప్రతి నెల రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేసి బకాయిలను త్వరితగతిన చెల్లించాలని డిమాండ్ చేశారు. సహకార పెన్షన్ విధానానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాలు, సంఘాలకు తగిన గుర్తింపు కల్పించి, వాటి సమస్యలను అధికారికంగా పరిష్కరించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నీ ఉద్యోగుల ఆర్థిక, సామాజిక, సేవా ప్రయోజనాలతో ముడిపడి ఉన్న కీలకమైన సమస్యలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిగణించి చర్చల ద్వారా తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై సంఘాల నాయకులతో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జేఏసీ జిల్లా సహ అధ్యక్షులు శ్రీనివాస్ రావు దేశ్‌పాండే, బట్టారి వెంకటేశ్వర్లు, బెజ్జంకి జగన్, సుమిత్, పుప్పాల హనుమంతరావు, శ్రీపతి బాపురావు, పొన్న మల్లయ్య, దుర్గా ప్రసాద్, భూముల రామ్మోహన్, డి. వేణుగోపాల్, పత్తి సత్తయ్య, పొడేటి సంజీవ్, ఉపాధ్యక్షులు బొడ్డు శ్రావణ్ కుమార్, సుధాకర్, సూరినేని గంగాధర్, ఒడిగ కృష్ణ, బి. రవీందర్, ఎస్. కిషన్, ఏ. సునీత, నాగుల గోపాల్, ప్రచార కార్యదర్శి రాంకుమార్, కార్యదర్శులు సత్యనారాయణ, తిరుపతి, రాసమల్ల రవి, పొలస సత్యనారాయణ, కుమారస్వామి, జయకృష్ణ, సహకార పెన్షన్ విధాన సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఏ. రాజేందర్, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నీల్వాయిలో ఘనంగా మిలాద్-ఉన్-నబి వేడుకలు



మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామంలో బుధవారం ఉదయం మిలాద్–ఉన్–నబి పండుగ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు.ఇస్లాం మత ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ముస్లిం సోదరులు ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ప్రవక్త చూపిన శాంతి, సహనం, కరుణ, సోదరభావం మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఈ సందర్భంగా పెద్దలు సూచించారు.బుధవారం ఉదయం గ్రామంలోని మజీద్ వద్ద నుండి ముస్లిం సోదరులు, యువకులు, చిన్న పిల్లలు నినాదాలు చేస్తూ, నాత్–ఎ–షరీఫ్ పఠిస్తూ గ్రామ ప్రధాన వీధుల గుండా శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రపంచ శాంతి కోసం, గ్రామ అభివృద్ధి కోసం దువా చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేలా నీల్వాయి ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో టీజీఎస్పీ పోలీసులు, కానిస్టేబుల్ సంతోష్ తో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ర్యాలీ వెంటే ఉండి భద్రతా చర్యలు చేపట్టారు.ఈ వేడుకలలో గ్రామ పెద్దలు, మజీద్ కమిటీ సభ్యులు, యువకులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని పండుగను విజయవంతం చేశారు.

# టైగర్ జోన్ రద్దుకు మద్దతుగా ట్రాక్టర్ అసోసియేషన్



నాలుగవ రోజు దీక్షకు మద్దతుగా ట్రాక్టర్ అసోసియేషన్. చింతలపల్లి సర్పంచ్ పంజాల సురేష్ గౌడ్ గట్టు బాపు కట్కం సతీష్ బూరగడ్డ నరేష్ తోట నారాయణ గార్లు సంఘీభావం తెలియజేశారు. ఇట్టి పోరాటానికి మేమంతా దేనికైనా సిద్ధమేనని తెలిపారు. టైగర్ జోన్ వల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులు నానాటికి పెరిగిపోతున్నందున పోరాటానికి సిద్ధమైన. శ్రీరాముల భూమా చారి.లిగారికి ట్రాక్టర్ అస్సోసియేషన్ మద్దతు తెలిపారు.

# ఆదిలాబాద్ లో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు.. భారీ ర్యాలీలో పాల్గొన్న మాజీ జిల్లా అధ్యక్షులు సాజిద్ ఖాన్

ఆదిలాబాద్: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జయంతి మిలాద్–ఉన్–నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ పట్టణంలో వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని వివిధ మసీదుల కమిటీలు, ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారుఈ ర్యాలీ ఆదిలాబాద్ పాత బస్టాండ్ ప్రాంతం నుండి ప్రారంభమై ప్రధాన వీధుల మీదుగా సాగి తిరిగి అదే ప్రాంతానికి చేరుకుంది. ర్యాలీలో యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని "నారే తక్బీర్" అంటూ నినాదాలు చేశారు. ప్రవక్త జెండాలను చేతబూని ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జిల్లా అధ్యక్షులు సాజిద్ ఖాన్ హాజరయ్యారు. ఆయనతో పాటు పట్టణానికి చెందిన పలువురు నాయకులు, కార్పొరేటర్లు, తెరాస, కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాజిద్ ఖాన్ గారు మాట్లాడుతూ.. "ప్రవక్త ముహమ్మద్ (స.అ.వ) గారు చూపిన శాంతి, కరుణ, సోదరభావం, మానవత్వం మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి. మిలాద్–ఉన్–నబీ అంటే కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ప్రవక్త బోధనలను స్మరించుకుని ఆచరించే రోజు. హిందూ–ముస్లిం ఐక్యతతో ఆదిలాబాద్ లో అన్ని పండుగలు ఇలాగే ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉంది" అని అన్నారు.ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ



బందోబస్తు ఏర్పాటు చేశారు. నిర్వాహకులు ర్యాలీలో పాల్గొన్న వారికి అన్నదానం, శర్బత్ పంపిణీ చేశారు.ఈ ర్యాలీలో నాయకులు షేక్ అహ్మద్, ఫయాజ్, ఇమ్రాన్ ఖాన్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

# 12వ వేతన ఒప్పందాన్ని పక్కనపెట్టి 25 శాతం ఇంటీరియం రిలీఫ్ ఇవ్వాలి అని కొన్ని కార్మిక సంఘాలు అనడం, కార్మిక వర్గాన్ని మోసం చేయటమే,

---కార్మిక వర్గంపై చిత్తశుద్ధి ఉంటే సమ్మెకు పిలుపు ఇవ్వండి

- --విప్లవ కార్మిక సంఘాల డిమాండ్---

సింగరేణి కార్మికుల భవిష్యత్తుపై స్పష్టమైన వైఖరి అవసరం

సింగరేణి బొగ్గు గని కార్మికులకు 12వ వేతన ఒప్పందం అమలు కావాల్సిన సమయంలో, పూర్తి స్థాయి వేతన ఒప్పందం కోసం పోరాడకుండా కేవలం 25 శాతం ఇంటీరీయం రిలీఫ్ (తాత్కాలిక ఉపశమనం) ఇవ్వాలని కొన్ని కార్మిక సంఘాలు ప్రకటించడం కార్మిక వర్గంలో చర్చనీయాంశంగా మారింది. కార్మికుల వేతనాలు, అలవెన్సులు, ఇతర సేవా ప్రయోజనాలపై సమగ్ర చర్చ జరిపి శాశ్వత పరిష్కారం చూపాల్సిన తరుణంలో, తాత్కాలిక రిలీఫ్‌ను ప్రధాన డిమాండ్‌గా ముందుకు తేవడం సరైన విధానం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.11వ



వేతన ఒప్పందం కాలపరిమితి ముగిసిన తర్వాత, 12వ వేతన ఒప్పందం 2026 జూలై 1 నుంచి అమల్లోకి రావాల్సి ఉన్నప్పటికీ, ఇప్పటికీ చర్చలు పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోవడంపై కార్మికుల్లో ఆందోళన కొనసాగుతోంది. ఇటీవల కూడా 12వ వేతన ఒప్పందం అమలులో జాప్యంపై కార్మిక సంఘాలు ఆందోళనలు చేపట్టినట్లు తెలిసిందే.ఇంటీరియం రిలీఫ్ అనేది శాశ్వత వేతన ఒప్పందానికి ప్రత్యామ్నాయం కాదు. ఇది తుది వేతన ఒప్పందం జరిగే వరకు కార్మికులకు తాత్కాలిక ఆర్థిక ఉపశమనంగా మాత్రమే ఉండాలి. గత వేతన ఒప్పందాల చరిత్రలో కూడా తుది ఒప్పందం ఆలస్యమైన సందర్భాల్లో ఇంటీరీయం రిలీఫ్ చెల్లించిన ఉదాహరణలు ఉన్నాయి. అయితే చివరకు పూర్తి స్థాయి వేతన ఒప్పందంపై చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిందే.కాబట్టి కార్మిక సంఘాలు "12వ వేతన ఒప్పందం వద్దు... 25 శాతం ఇంటీరీయం రిలీఫ్(×= )చాలు" అనే భావన కలిగేలా వ్యవహరించకుండా, ముందుగా పూర్తి స్థాయి వేతన ఒప్పందం కోసం ఐక్యంగా పోరాడాలని కార్మికులు కోరుతున్నారు. 25 శాతం ఇంటిరియం రిలీఫ్(×= )ఇవ్వాలనుకుంటే అది కూడా 12వ వేతన ఒప్పందానికి అదనంగ, తుది ఒప్పందం వరకు పోరాడాల్సిన బాధ్యత జాతీయ కార్మిక సంఘాలపై ఉంది. అయినప్పటికీ గతంలో11వ ఏజ్ బోర్డ్ జరిగిన అగ్రిమెంట్లలో కొన్ని అంశాలను ఇప్పటివరకు అమలు చేయలేదు వాటిని అమలు చేయించవలసిన జాతీయ కార్మిక సంఘాలు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపకుండా ఉండడం సరైనది కాదని, ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం వాటా51 శాతం కేంద్ర ప్రభుత్వం వాటా49 శాతం ఉంది కాబట్టి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు చొరవ తీసుకొని 12వ వేతన ఒప్పందాన్ని అమలు చేయించాలని విప్లవ కార్మిక సంఘాలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, డిమాండ్ చేస్తున్నాం. అలాగే 12వ వేతన ఒప్పందం జరిగే వరకు కార్మిక వర్గం పోరాటానికి సిద్ధంగా ఉండాలని కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నాం. ఈ యొక్క కార్యక్రమంలో ౧. మని రామ్ సింగ్ (౧చీఖజ) సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వీ. పోచ మల్లు, శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ూ×ఖీఖ) అంబాల మహేందర్ సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు (ూ+ఖూ) గజ్జె దుర్గయ్య, బెల్లంపల్లి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్గనైజర్,ర్. రాజ్ కుమార్, ూఆఔ్బ జిల్లా నాయకులు, గోగర్ శంకర్,౧బఝఆ రాష్ట్ర నాయకులు లక్ష్మి, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

## కమాన్‌పూర్‌లో బైక్ ర్యాలీ, సహపంక్తి భోజనాలు

కమాన్‌పూర్ మండలంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను బుధవారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు గుండారం, రొంపికుంట గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకున్నారు.హజరత్ మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి జాగారం చేశారు. బుధవారం ఉదయం కమాన్‌పూర్ మండల కేంద్రంలో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా మండల కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో సహపంక్తి భోజనాలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, అల్ఫాన్ ఖాన్, సయ్యద్ ఇక్బాల్, యూసుఫ్, మతీన్ ఖాన్, అహ్మద్, ఇలియాజ్, నజీబ్, సద్దాం, అన్వర్, బాబా మేస్త్రీ, నిజాం, సయ్యద్ గౌస్, మహబూబ్, షేక్ అలీ, జలీల్, సర్వర్, ఖురైషి, మున్ను, సోహెబ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణ మాస వనభోజనాలు

## ప్రకృతి ఒడిలో ఆధ్యాత్మిక శోభతో గ్రామస్థుల సందడి

కమాన్‌పూర్ మండలం పెరపల్లి గ్రామంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వనభోజనాల కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామంలోని మహిళలు కుటుంబ సభ్యులతో



కలిసి ఎంతో ఉత్సాహంగా, కోలాహలంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ప్రకృతి ఒడిలో గ్రామస్థులందరూ ఒకేచోట చేరి ఆనందోత్సాహాలతో వనభోజనాలు నిర్వహించుకోవడంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. మహిళలు డప్పు చప్పుళ్ల మధ్య ఇళ్ల నుంచి బయలుదేరి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేసుకోవడమే కాకుండా, పాత జ్ఞాపకాలను నెమరువేసుకునేందుకు దోహదపడతాయని గ్రామస్థులు తెలిపారు. రాబోయే తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను అందించడంలో ఇలాంటి సామూహిక వేడుకలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955